VISALAANDHRA VIJAYAWADA— Phone No. 376

విశాలాంధ్ర

రిజిస్టరు నెం. 6097. 4 పేజీలు ఒక అణా

సంపుట 2 ★ విజయవాడ: సోమవారం; సెప్టెంబరు 21, 1953 ★ సంచిక 187

వీర కొరియాకు మాలెంకోవ్ జేజేలు

మాస్కో, సెప్టెంబరు 19

"కొరియా అనేమాట, అకేళమైన గలదూపదనూ, ఈశ్వరజాతీయ భావానికీ, స్వాతంత్ర్యానికీ, పవిత్ర స్వాతంత్ర్యాభిలాషకూ పర్యాయ పదమయింది. ఆసియా అంటే ఇంతవరకుండిన అభిప్రాయాలను సామ్రాజ్యవాదులు వదలుకోవాలి. ఆసియా ప్రజల స్వాతంత్ర్య అభ్యుదయ శక్తులు అణచేందుకు అభివృద్ధి నిరోధకులు పన్నిన కుట్రలపై కొరియా సవాలు తీసింది. జాతీయ ప్రజానీకాన్ని ఎప్పుడూ జయించలేరని నిరూపించింది" అని సోవియట్ ప్రధాని మాలెంకోవ్, కొరియా ప్రతినిధి బృందానికి విందులో ప్రసంగించారు.

కేరళ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

ప్రతిపాదనకు ప్రజాసోషలిస్టుపార్టీ నిర్ణయం

అలప్పుజా, సెప్టెంబరు 20

తిరువాంకూరు - కొచ్చిన్ కాంగ్రెసు మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించాలని నిన్న యిక్కడ సమావేశమైన పంచాయతీ ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం నిర్ణయించింది. శాసనసభ యీ నెల 22 న సమావేశం గానున్నది.

ముఖ్యమంత్రిగా కాంగ్రెసువాదే ఉండాలన్న పట్టుదలకు స్వస్తి?

కమ్యూనిస్టుపార్టీ తీర్మానం దృష్ట్యా కాంగ్రెసు నాయకత్వ ధోరణిలో మార్పు

తుంగభద్ర ప్రాజెక్టు నిర్వహణకు ఉమ్మడిబోర్డు

రాష్ట్రపతి ఉత్తర్వులో పొందుపరచడానికి ఢిల్లీ సమావేశంలో నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేయడానికి, నిర్మాణ కాలంలో ప్రాజెక్టు నిర్వహణకు, ఒక సంయుక్త బోర్డును నెలకొల్పాలనే విషయం రాష్ట్రపతి ఈ సందర్భంలో జారీచేసే ఉత్తర్వులో పొందుపరచడానికి నిర్ణయించబడింది.

తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయడానికి రాష్ట్రపతి జారీ చేయవలసిన ఉత్తర్వు వివరాలపై నేడు మద్రాసు, మైసూర్, హైదరాబాద్ ప్రభుత్వాల ప్రతినిధులు ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారితో, ఇరిగేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ జె. సుబులాల్ షాఫీతో తిరిగి సమాలోచనలు కొనసాగించారు. రాష్ట్రపతి ఉత్తర్వులో కొన్ని క్లాజుల పరిశీలనకు మైసూర్ ఒకవారం గడువు కోరినందున ముసాయిదాకు ఈ వేళ అంతిమ స్వరూపం ఇవ్వ వీలులేకపోయింది.

అయితే తుంగభద్ర ప్రాజెక్టు నిర్మాణానికి ఒక బోర్డును నెలకొల్పాలన్న అంశాన్ని రాష్ట్రపతి ఉత్తర్వులో పొందుపరచడానికి ప్రతినిధులు అంగీకరించారు. మైసూర్ ప్రభుత్వ అంతిమ అభిప్రాయాలు తెలిసిన తర్వాత ఈ బోర్డు స్వరూపం నిర్ణయించబడుతుంది.

ఈ బోర్డు బాధ్యతలు కూడా రాష్ట్రపతి ఉత్తర్వులో పేర్కొనబడతాయి. తుంగభద్ర ప్రాజెక్టు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి భాగాలు, ప్రాజెక్టు నిర్మాణం పరిపూర్తి, నిర్మాణ కాలంలో ప్రాజెక్టునిర్వహణ మున్నగు విషయాలపై ఈ బోర్డుకు అధికారం వుంటుంది.

ఆంధ్రరాష్ట్ర చట్టంలో 66 (4) సెక్షన్ క్రింద జారీచేయబడుతున్న ఈ ఉత్తర్వు అక్టోబరు 1 న అమలులోకి వస్తుంది. ఆంధ్ర, మైసూర్ ప్రభుత్వాలు మరొక ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకునేవరకూ ఈ ఉత్తర్వు అమలులో వుంటుంది.

ఉత్తర కొరియా పునర్నిర్మాణానికి రష్యా సహాయం

పెద్ద ఎత్తున చేసే నిర్ణయం

మాస్కో, సెప్టెంబరు 20

ఉత్తర కొరియా పునర్నిర్మాణం, పునరుద్ధరణలకు కావలసినయంత్రాలను, ఇతర పరికరాలను సోవియట్ ప్రభుత్వం అందజేసిందని నేడిక్కడ అధికార ప్రకటన జరిగింది.

అదే కాకుండా, ఉత్తర కొరియాకు కావలసిన నిపుణులను పంపేందుకూ, నూనెకోట్ల రూబుల్స్ ఇచ్చేందుకూ కూడా నిర్ణయం జరిగిందని ఈ ప్రభుత్వ ప్రకటన తెలిపింది. ఈ నూనెకోట్ల రూబుల్స్ సహాయం సంగతి మాలెంకోవ్ ఆగస్టురిక తేదీనే ప్రకటించాడు.

ఉత్తర కొరియా ప్రధాని కిమ్-ఇల్-సెన్ నాయకత్వాన మాస్కో వచ్చిన ఉత్తర కొరియా ప్రభుత్వ ప్రతినిధి వర్గానికి, సోవియట్ ప్రభుత్వానికి గత తొమ్మిదిరోజులుగా జరుగుతూన్న సంప్రతింపులు నేడు ముగిశాయి. తదనంతరం ఈ ప్రకటన వెలువడింది.

ఉత్తర కొరియాకు సోవియటు లోగడ ఇచ్చిన ఆస్తుల చెల్లింపును కూడా వాయిదా వేసేందుకు సోవియటు ప్రభుత్వం నిశ్చయించిందని ఈ ప్రకటన తెలిపింది.

ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యత్వానికి ప్రకాశంగారు 'సలాం' కొడతారని ఢిల్లీలో వదంతి

["విశాలాంధ్ర" విలేఖరి]

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

ప్రకాశంగారు ఆంధ్ర ముఖ్యమంత్రిగా వుండేందుకు కాంగ్రెస్ అధిష్ఠానవర్గం అంగీకరించిందనీ, కాంగ్రెసు వాదే ముఖ్యమంత్రిగా వుండాలన్న తమ పూర్వపు నియమాన్ని వారు వదలుకున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది.

ఆంధ్రలో కాంగ్రెసేతర మంత్రివర్గ నిర్మాణానికి పిలుపుయిస్తూ కమ్యూనిస్టుపార్టీ చేసిన తీర్మానానంతరం వచ్చిన పరిణామాల ఫలితంగానే, కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంలో యీ మార్పు కలిగిందని అభిజ్ఞవర్గాలంటున్నాయి.

ఆంధ్రరాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన నెలకొల్పాలనే సమస్యలేదనీ, నూతన ఆంధ్ర మంత్రివర్గానికి ప్రకాశంగారే ఖచ్చితంగా నాయకత్వం వహిస్తారు అనే అభిప్రాయం వర్కింగ్ కమిటీ సమావేశ చర్చల అనంతరం ఇక్కడ రాజకీయ వర్గాలలో బాహాటంగా వినబడుతోంది.

ప్రకాశంగారు కాంగ్రెసులోచేరినా, సహాయ సభ్యత్వం స్వీకరించినా, లేదా స్వతంత్రుడుగా వున్నా - ఏమైనప్పటికీ పెద్దగా పట్టించుకో నవసరం లేదని వారు అభిప్రాయపడుతున్నారట.

నిన్నటి వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆంధ్రలో మంత్రివర్గ నిర్మాణాన్ని గూర్చి స్థూలంగా విధానం నిర్ణయించారు. వివరాలు సంజీవరెడ్డి గారికి వదలివేయ బడ్డాయి.

ప్రస్తుతం సంజీవరెడ్డి - ప్రకాశం గారల మధ్య యీ వివరాలను గురించే సంప్రతింపులు జరుగుతున్నాయి.

ఆంధ్రలో కాంగ్రెసేతర మిశ్రమ మంత్రివర్గ స్థాపనకు కమ్యూనిస్టుపార్టీ యిచ్చిన పిలుపువచ్చిన పిదప కాంగ్రెసు అధికార వర్గాలవారు కాంగ్రెసువాదే ముఖ్యమంత్రిగా వుండాలనే మరుతునుగూర్చి పట్టు బట్టడంలేదు. ఆంధ్ర కమ్యూనిస్టు కమిటీ తీర్మానతో యీనాటి కాంగ్రెసు అధికార వర్గాలు తమ ఎత్తుగడలు మార్చుకున్నాయి. ఏదోవిధంగా ప్రకాశంగారితో ఒడంబడికకు వచ్చి, ఆంధ్రలో కాంగ్రెసేతర మంత్రివర్గాన్ని రాకుండా చేయాలని వారిప్రయత్నం పూనుకొన్నారు.

ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గ సమావేశానంతరం, ప్రకాశంగారు మొట్ట మొదటిసారిగా నేడు ఆచార్య కృపలానీని కలవనుకొని పరిస్థితులను వివరించారు. తన మరణకులను కృపలానీ అంగీకరించకపోతే, ప్రకాశంగారు, ప్రజాసోషలిస్టుపార్టీనుండి రాజీనామా చేస్తాడనేది యిచ్చట బాహాటంగా చెబుతున్నారు.

జవాబు చెప్పకూ "మా ఉభయుల మధ్య కొత్తదేమీ జరుగ లేద"న్నారు.

ప్రకాశంగారు సోమవారం ఉదయము ఢిల్లీనుండి వెడతారు. రేపు ప్రధాన మంత్రి ఆయన కలుసుకోవచ్చు.

మద్రాసుకు పయనమై వెళ్ళేముందు ఢిల్లీలో ప్రజాసోషలిస్టు నాయకులతో మాట్లాడి వెడతారా అన్న ఒక ప్రశ్నకు పంతులుగారు అలాంటి అవకాశం ఉంటుందని తోచనుకోవడం లేదన్నారు.

ఆయనింకా యిలా అన్నారు.

"వారిని కలవనుకోవడం అంటూ లేనేలేదు. వారికి సంబంధించినంతవరకు పని పూర్తి అయినట్లే. వారు తమ నిర్ణయాన్ని ప్రకటించారు.

ఆంధ్రలో కాంగ్రెసేతర ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని నిర్మించాలన్న ప్రతిపాదనలతో ఇద్దరు కమ్యూనిస్టు నాయకులు తనను ఈ వేళ ఉదయం కలవనుకొన్నారని శ్రీ ప్రకాశంగారు తెలియజేశారు. ఆ ప్రతిపాదనలపై తన అభిప్రాయం ఏమీ చెప్పలేదన్నారు.

"సిద్ధాంతరీత్యా ఆంధ్రలో కమ్యూనిస్టులతో కలసి మంత్రి వర్గాన్ని ఏర్పరచడానికి మీరు సంసిద్ధమేనా" అని విలేఖరులు ప్రశ్నించగా ప్రకాశంగారు యిలా అన్నారు:

"ఆ ప్రశ్న మీరు బాగుచేసి ఉండవలసింది కాదు. మద్రాసులో ఒక కార్యక్రమంపై కలసి పనిచేయడానికి నేను ప్రయత్నించాను కదా."

కొరియాసమావేశసమస్య తిరిగి చర్చకు తేవాలి

ఐ. రా. స. సర్వసభ్య సమావేశంలో విషిన్‌స్కీ ప్రతిపాదన

న్యూయార్కు, సెప్టెంబరు 19

కొరియా సమస్యా పరిష్కారానికై జరుగనున్న రాజకీయ సమావేశంలో ఏయేదేశాలు పాల్గొనాలి అనే సమస్యను తిరిగి చర్చకు తేవాలనీ, ఇండియా, పాకిస్తాన్, ఇండోనీషియా, బర్మాదేశాలకు కూడా దానిలో స్థానమివ్వడం గురించి ఆలోచించాలనీ, సోవియట్ ప్రతినిధి విషిన్‌స్కీ ఈ వేళ ఐ. రా. స. సర్వసభ్య సమావేశంలో ప్రతిపాదించాడు.

ఐ. రా. స ప్రస్తుత సమావేశ కార్యక్రమంలో ఈ అంశాన్నికూడా చేర్చాలని విషిన్‌స్కీ ప్రతిపాదించాడు.

కొరియా రాజకీయ సమావేశం ప్రాతినిధ్యం విషయమై గతమాసం ఐ. రా. స. సర్వసభ్య సమావేశంలో జరిగిన నిర్ణయాన్ని చైనా, ఉత్తర కొరియా ప్రభుత్వాలకు అందజేయడం గురించీ, దానిమీదట ఆ రెండు ప్రభుత్వాలూ పంపిన జవాబులను గురించీ సమితి ప్రధాన కార్యదర్శి హామర్‌స్కీల్డ్, మొన్న గురువారంనాడు సర్వసభ్య సమావేశం ఎదుట ఒక నివేదిక పెట్టాడు. కొరియా సమావేశంలో ఇండియా పాకిస్తాన్, బర్మా, ఇండోనీషియా దేశాలకు కూడా ప్రాతినిధ్యమివ్వాలని చైనా, ఉత్తర కొరియాలు కోరాయి

ఈ నివేదికనుగురించి వెంటనే చర్చ జరుపవలసిందిగా విషిన్‌స్కీ నేడు నోటీసు యిచ్చాడు.

నేటి విషిన్‌స్కీ ప్రతిపాదనను చర్చించి, ఈ అంశాన్ని సమితి సమావేశ కార్యక్రమంలో చేర్చాలా, వద్దా అనే విషయాన్ని నిర్ణయించేందుకు సమితి సారథ్యసంఘం మంగళవారం నాడు సమావేశమవుతుందని అధికార రీత్యా ప్రకటి చబడింది.

గతమాసం కొరియా సమావేశం సమస్యనుచర్చించేందుకు ఐ.రా.స.సర్వసభ్య సమావేశం జరిగినప్పుడు బ్రిటన్ మొదలయిన కొన్ని పడమటిదేశాలు, ఆ సమావేశంలో ఇండియాకుస్థానంవుండాలని ప్రతిపాదించాయి. ఈ విషయంలో అమెరికా దృక్పథాన్ని అనిబాహాటంగా ప్రతిఘటించాయి. రాజకీయ ఉపసంఘంలో ఆ ప్రతిపాదన నెగ్గిందికూడా. కాని, సర్వసభ్య సమావేశంలో దానిని త్రోసిపుచ్చలేక వచ్చినప్పుడు అమెరికా ఒత్తిడికి లొంగి, ఇండియా, బ్రిటన్ ప్రతినిధులు, దానిని ఓటుకు పెట్టకుండ్దన్నారు

ఆమైని, కొరియా యుద్ధానికి సేనలను పంపిన 16 దేశాలు మాత్రమే ఐ. రా. స. తరఫున ఆ సమావేశంలో పాల్గొనాలనీ, "ఎదిరిపక్షం కోరినట్లయితే సోవియట్ కూడా పాల్గొన వచ్చునని తీర్మానం జరిగింది. ఈ నిర్ణయాన్ని చైనా, ఉత్తర కొరియాలకు తెలిపి, ఐ. రా. స. సభ్యులకు 'ఉచితరీతి'ని నివేదించ వలసిందిగా సమితి ప్రధాన కార్యదర్శిని కోరుతూ భారత ప్రతినిధి కృష్ణమీనన్ చేసిన ప్రతిపాదనకూడా నెగ్గింది.

సమితి తీర్మానాన్ని నిరాకరిస్తూ చైనా, ఉత్తర కొరియా ప్రభుత్వాలు మొన్న 13, 14 వ తేదీలలో కార్యదర్శికి పంపిన జవాబుల్లో, కొరియా సమావేశాన్ని ద్విపక్ష సమావేశంగా కాక, సర్వపక్ష (రౌండు టేబుల్) సమావేశంగా జరపాలనీ, ఇండియా, పాకిస్తాన్, బర్మా, ఇండోనీషియా దేశాలకు కూడా ప్రాతినిధ్యం యివ్వాలనీ సూచించాయి.

ఈ జవాబులను హామర్‌స్కీల్డు మొదటు సమితి సభ్యులతో ప్రతి ఒక్కరికీ అంద

[మిగతా 4 వ పేజీలో]

ఉత్కృష్ట కనీస కార్యక్రమ ప్రాతిపదికపై కాంగ్రెసేతర ప్రజాతంత్ర మంత్రివర్గం

ఆంధ్ర, కేరళరాష్ట్రాల్లో కమ్యూనిస్టుపార్టీ వైఖరిపై శ్రీ సుందరయ్యగారి ప్రకటన

["విశాలాంధ్ర" విలేఖరి]

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

నిర్దిష్టమైన ఒక కనీస కార్యక్రమంపై ఇతర పార్టీలతో ఆంధ్రలో కాంగ్రేసేతర ప్రజాతంత్ర మంత్రివర్గాన్ని నిర్మించడానికి కమ్యూనిస్టుపార్టీ సిద్ధంగా ఉన్నదని నేడిక్కడ జరిగిన పత్రికా విలేఖరుల గోష్ఠిలో కమ్యూనిస్టు పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీ సుందరయ్యగారు తెలియజేశారు.

తిరువాంకూర్-కొచ్చిన్ రాష్ట్రంలో కూడా ప్రజాసోషలిస్టు పార్టీ నాయకత్వాన తన కమ్యూనిస్టు వ్యతిరేకతను కొంచెం తగ్గించుకొంటే ఇలాంటి కనీస కార్యక్రమంపై అక్కడ కూడా కాంగ్రెసేతర మంత్రివర్గాన్ని ఏర్పరచడానికి కమ్యూనిస్టుపార్టీ తయారుగా ఉన్నదని కూడా సుందరయ్యగారు తెలిపారు.

ఆంధ్రలో కాంగ్రెసేతర ప్రజాతంత్ర ప్రభుత్వం ఏర్పరచడం ఆంధ్ర ప్రజల అభిమతమని కూడా ఆయన స్పష్టం చేశారు.

ప్రశ్నలకు శ్రీ సుందరయ్యగారు సమాధానం చెప్పుతూ మిశ్రమ మంత్రివర్గంలో చేరదలచిన పార్టీలు తమ కార్యక్రమాలను, విధానాలను పరస్పరం పోలాలని కమ్యూనిస్టుపార్టీ ఎరుకపెట్టదన్నారు ఆయనలుబుపవలసిన కనీస కార్యక్రమాన్ని గురించి మాత్రమే కమ్యూనిస్టుపార్టీ పట్టుబడుతుందని స్పష్టం చేశారు.

మరొక ప్రశ్నకు సుందరయ్యగారు సమాధానం చెప్పుతూ ప్రజాసోషలిస్టు పార్టీ సహకరించితే ఆంధ్రలో కాంగ్రెసేతర మంత్రివర్గాన్ని స్థాపించే అవకాశం కలదన్నారు. అయితే ప్రజాసోషలిస్టుపార్టీ ఆ మోదం ఒక్కటే సరిపోదనీ, ప్రకాశంగారంగీకరించితే లోక్‌పార్టీ తదితర చిన్న గ్రూపులు కూడా అంగీకరించవలదని తెలిపారు.

రాష్ట్రపతి పరిపాలన - కాంగ్రెసు పరిపాలన-ఈ రెండింటిలో దేనిని మీరు ఎంచుకొంటారన్న ప్రశ్నకు సుందరయ్యగారు యిలా జవాబు చెప్పారు:

రెండింటిమధ్య పెద్దగా భేదమేమీ లేదు. కాంగ్రెసు పరిపాలన అయితే అసెంబ్లీ ఉంటుంది. ప్రతిపక్షం తన అభిప్రాయాలను తెలపడానికు అవకాశం ఉంటుంది. రాష్ట్రపతి పరిపాలనయితే ఏమీ ఉండదు.

కాంగ్రెసు - కమ్యూనిస్టు మిశ్రమ మంత్రివర్గ నిర్మాణం సాధ్యమా అన్న మరొక ప్రశ్నకు సుందరయ్యగారు "ఖచ్చితంగా అవకాశం లేదని" చెప్పారు.

ఇందుకు కారణాలను ఆయన తెలుపుతూ కాంగ్రెసు భూస్వాముల, పెట్టుబడి దారుల, విదేశీయుల ప్రయోజనాలను కాపాడుతుందనీ అందువలన ఉభయుల మధ్య అంగీకారం అసాధ్యమన్నారు. అయితే యింకా అభివృద్ధినిరోధకులైన హిందూ మతోన్మాదులతో పొరాడేందుకు కాంగ్రెసుతో కలియడానికి తమకు కొంతటి ఆక్షేపణ ఉండదని కూడా స్పష్టం చేశారు.

నెహ్రూ ఇంటిముందు పట్వారీల ప్రదర్శన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

నేటి ఉదయం ప్రధాని నెహ్రూ ఇంటిముందు ఉత్తర ప్రదేశ్‌కు చెందిన 350 మంది మాజీ పట్వారీలు ప్రదర్శన చేశారు. తమ కోర్కెలను ప్రధానికి వివరించేందుకు వారు ఉత్తర ప్రదేశ్ నుండి కాలినడకను ఢిల్లీ చేరారు.

తమ యిబ్బందులను వివరిస్తూ ప్రధానికి మెమొరాండం సమర్పించుటకు తాము సంకల్పించినట్లు ప్రదర్శనల ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఈ సంవత్సరారంభంలో ఉత్తర ప్రదేశ్‌లోని 22 వేలమంది పట్వారీలు అధిక వేతనం గావాలని కోరుతూ ఆందోళన చేసారు. కాని ప్రభుత్వం నిరాకరించి దానిపై వారంతా రాజీనామాచేశారు. ప్రభుత్వం వారిస్థానాలలో కొత్తవారిని నియమించింది. ఇప్పుడు పట్వారీలు తమ కోర్కెలను ప్రభుత్వం తీర్చి, తమ పూర్వపు వుద్యోగాలు తిరిగి ఇవ్వాలని డిమాండు చేస్తున్నారు.

ప్రకాశంగారితో సంజీవరెడ్డిగారి చర్చలు

మంత్రివర్గ నిర్మాణానికై ఒక అంగీకారానికి రావడానికి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

ఈ వేళ కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం ఆంధ్రలో ప్రకాశంపంతులుగారి నాయకత్వాన కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, కృషికర్ లోక్ పార్టీలతో కూడిన మిశ్రమ మంత్రివర్గం ఏర్పడే అవకాశాలు ఎక్కువైనట్లు ఇక్కడ భావించబడుతోంది.

నేటి ఉదయం జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆంధ్రలో సుస్థిర మంత్రివర్గ నిర్మాణ సమస్యపై శ్రీ ప్రకాశంగారితో జరిపిన సంప్రతింపులను గురించి శ్రీ నెహ్రూ సభ్యులకు వివరించారు.

ఉదయం సమావేశ అనంతరం ఉభయుల మధ్యగల అభిప్రాయ భేదాలను సర్దుకొని ఒక అంగీకారానికి వచ్చేందుకై శ్రీ సంజీవరెడ్డిగారు ప్రకాశంగారిని కలవనుకున్నారు.

ఈ సంప్రతింపులు ఒక ఉమ్మడి కార్యక్రమంపై వివిధ గ్రూపులతో కూడిన మంత్రివర్గ నిర్మాణానికి పూనుకునే ప్రాతిపదికపై సాగినట్లు తెలుస్తోంది. కాబోయే ముఖ్యమంత్రి ఈ మిశ్రమకూటమిలోగాని, పార్టీలోగాని సభ్యుడుగా ఉంటారట.

ఈ వేళ సాయంత్రం సంజీవరెడ్డిగారితో సంప్రతింపులను పూర్తిచేసిన తరవాత ప్రకాశం పంతులుగారు కాలభాగ్రత్తితో మాటలను తూచి మరీ మాట్లాడారు.

కొత్త విషయమేమీ లేదట

సంజీవరెడ్డిగారు మీకేమైనా కొత్త ప్రతిపాదనలను సూచించారా అన్న విలేఖరుల ప్రశ్నకు ప్రకాశంగారు

"ప్రకాశంగారిని సరియైన పద్ధతిలో ఈ విషయమై ప్రస్తావించితే ఆంధ్ర ప్రభుత్వానికి ఆయన నాయకత్వం వహించేలా చేయడం సాధ్యమే"నని రాజాజీ అన్నారు.

ఆంధ్రరాష్ట్ర గవర్నర్‌గా నియమింపబడ్డ శ్రీ నంద్‌లాల్ త్రివేదీకి నిన్న రాత్రి విందుజరిగిన సందర్భంలో ముఖ్య మంత్రి ప్రసంగిస్తూ ఆంధ్ర రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన ఏర్పడే ప్రమాదం కాలతీరంగా వుందని, ఎంతో ఉత్సాహంతో కొత్తగా ఏర్పడబోయే రాష్ట్రానికి "ప్రజా స్వామ్య ప్రభుత్వం" లేకపోతే, కోట్ల నీళ్ళాంగావుండగలదని చెప్పారన్నారు. అన్ని అవరోధాలను అధిగమించి, "సరియైన వ్యక్తి ప్రకాశం" ఆంధ్ర ప్రభుత్వానికి నాయకత్వం వహించాలని చెప్పారు.

"మరలా చేయడానికి వీలులేదు అని ప్రజాసోషలిస్టుపార్టీ ప్రకాశంగారికి చెప్పితే, "నాఆంధ్రదేశం ఈపార్టీ కంటే వారు ఎంతో ముఖ్యం" అని స్థైర్యంతో ప్రకాశంగారు జవాబు చెప్పారు. నా విషయంలో నే, ఇలాంటి పరిస్థితి ఏర్పడివుండి, నేను మద్రాసు ప్రభుత్వానికి నాయకత్వం వహించడానికి వీలులేదని నా పార్టీ చెప్పివుంటే, నా పార్టీని త్రోసిపుచ్చి నాయకత్వం స్వీకరించేవాడిని. అలాంటి చోట, నేను చేయని ఏపనీ చేయమని ప్రకాశంగారిని కోరడంలేదు. ఆంధ్ర దేశ చరిత్రలో ఇది కీలక సమయం. నూతన రాష్ట్రాన్ని అల్లకల్లోలాలకు అవమానానికి వదలివేయరాదు."

శ్రీ త్రివేదీ మాట్లాడుతూ, ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాల మధ్య సుహృద్భావం, స్నేహం నెలకొల్పబడుతుందని ఆశాభావం వెలిబుచ్చారు. నూతన రాష్ట్రం అనేక చిక్కులతో ప్రారంభిమవుతున్నదనీ, అయితే, కృషి సహకారాలు, సుస్థిరత, కష్టపడి పనిచేసే దృక్పథం వుంటే, అన్నిఇబ్బందులను అధిగమించవచ్చునని అన్నారు.

[illegible] జిల్లాలో [illegible] సమస్యా ప్రశ్నోద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు ఈ నెల 22 న [illegible] లో జరిగే [illegible] మహాసభలో నిర్ణయించబడుతుందని ప్రజాసోషలిస్టులు ప్రకటించారు. ఆచార్య కృపలానీ ఈ సభలో ప్రసంగిస్తారట.

ఆంధ్ర ప్రభుత్వ సమస్య: రాజగోపాలాచారి జోక్యం

ప్రకాశంగారే ఆంధ్ర మంత్రివర్గానికి నాయకత్వం వహించాలని సలహా

మద్రాసు, సెప్టెంబరు 20

ఆంధ్ర ప్రభుత్వానికి నాయకత్వం వహించడానికి ప్రకాశంగారొక్కరే "సరియైనవ్యక్తి" అని, అందుకు ఆయనకు ఏదోవిధంగా అవకాశం కలిగించాలని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారి నిన్న నిక్కడ పేర్కొన్నారు.

"ఆంధ్రరాష్ట్ర గవర్నర్‌గా నియమింపబడ్డ శ్రీ నంద్‌లాల్ త్రివేదీకి నిన్న రాత్రి విందుజరిగిన సందర్భంలో ముఖ్య మంత్రి ప్రసంగిస్తూ ఆంధ్ర రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన ఏర్పడే ప్రమాదం కాలతీరంగా వుందని, ఎంతో ఉత్సాహంతో కొత్తగా ఏర్పడబోయే రాష్ట్రానికి "ప్రజాస్వామ్య ప్రభుత్వం" లేకపోతే, కోట్ల నీళ్ళాంగావుండగలదని చెప్పారన్నారు. అన్ని అవరోధాలను అధిగమించి, "సరియైన వ్యక్తి ప్రకాశం" ఆంధ్ర ప్రభుత్వానికి నాయకత్వం వహించాలని చెప్పారు.

"మరలా చేయడానికి వీలులేదు అని ప్రజాసోషలిస్టుపార్టీ ప్రకాశంగారికి చెప్పితే, "నాఆంధ్రదేశం ఈపార్టీ కంటే వారు ఎంతో ముఖ్యం" అని స్థైర్యంతో ప్రకాశంగారు జవాబు చెప్పారు. నా విషయంలో నే, ఇలాంటి పరిస్థితి ఏర్పడివుండి, నేను మద్రాసు ప్రభుత్వానికి నాయకత్వం వహించడానికి వీలులేదని నా పార్టీ చెప్పివుంటే, నా పార్టీని త్రోసిపుచ్చి నాయకత్వం స్వీకరించేవాడిని. అలాంటి చోట, నేను చేయని ఏపనీ చేయమని ప్రకాశంగారిని కోరడంలేదు. ఆంధ్ర దేశ చరిత్రలో ఇది కీలక సమయం. నూతన రాష్ట్రాన్ని అల్లకల్లోలాలకు అవమానానికి వదలివేయరాదు."

శ్రీ త్రివేదీ మాట్లాడుతూ, ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాల మధ్య సుహృద్భావం, స్నేహం నెలకొల్పబడుతుందని ఆశాభావం వెలిబుచ్చారు. నూతన రాష్ట్రం అనేక చిక్కులతో ప్రారంభిమవుతున్నదనీ, అయితే, కృషి సహకారాలు, సుస్థిరత, కష్టపడి పనిచేసే దృక్పథం వుంటే, అన్నిఇబ్బందులను అధిగమించవచ్చునని అన్నారు.

[illegible] జిల్లాలో [illegible] సమస్యా ప్రశ్నోద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు ఈ నెల 22 న [illegible] లో జరిగే [illegible] మహాసభలో నిర్ణయించబడుతుందని ప్రజాసోషలిస్టులు ప్రకటించారు. ఆచార్య కృపలానీ ఈ సభలో ప్రసంగిస్తారట.

అమెరికా దుర్బుద్ధికి నిదర్శనం

ఇండియా యునైటెడ్ స్టేట్స్‌పై మాలెంకోవ్ వ్యాఖ్య

లండన్, సెప్టెంబరు 20

కొరియా రాజకీయ సమావేశంనుండి ఇండియా మొదలైన తటస్థదేశాలను [illegible] యుద్ధ నిరోధ [illegible] అమెరికా యత్నించడం అమెరికా దుర్బుద్ధికి నిదర్శనమని సోవియట్ ప్రధాని జార్జి మాలెంకోవ్ తెలియజేస్తూ 'టాస్' వార్తా సంస్థ ప్రకటించింది.

"అంతేకాదు. కొరియా సమస్యను సమగ్రంగా శాంతియుతంగా పరిష్కరించేందుకు తగిన మార్గం కనుగొనేందుకు అమెరికా పాలకవర్గం ఇష్టపడడం లేదనేకంటే కూడా దీనినిబట్టి తేటతెల్లమవుతోందనీ" అని మాలెంకోవ్ అన్నాడు.

1953 సెప్టెంబరు 21 సోమవారం
విజయ సంవత్సర
భాద్రపద శుద్ధ
త్రయోదశి ప. 2-56
ధనిష్ట ఉ. 8-36

విశాలాంధ్ర

21-9-53 సోమవారం

పరీక్షా సమయం

ఆంధ్రరాష్ట్రం అవతరిస్తున్న శుభ ముహూర్తంలో ప్రభుత్వం అంటూ ఒకటి ఉంటుందా? ఉండదా?

ఉంటే, ఆ ప్రభుత్వాన్ని ఎవరు ఏర్పాటు చేస్తారు?

అది కాంగ్రెసు ప్రభుత్వంగా ఉంటుందా? కాంగ్రెసేతర ప్రభుత్వంగా ఉంటుందా?

ఈ వ్యవహారమంతా కొద్ది రోజుల్లో ఒక కొలిక్కి వచ్చి ఆటో, యిటో తేలిపోబోతున్నది.

అధికారం కోసమే యీ లోకంలో అవతరించినట్టు అహంభావంతో విర్రవీగిన కాంగ్రెసుకు ఆంధ్ర ప్రజలు ముక్కుత్రాళ్ళు పోయడంతో, ఆ పార్టీ తనకు తానుగా ఆంధ్రదేశంలో ప్రభుత్వాన్ని స్థాపించడానికి అవకాశం లేకుండాపోయింది. దాంతో కాంగ్రెసేతర పార్టీలను, శాసన సభ్యుల్ని పట్టుకొని ప్రాధేయపడుతున్నది. వారిఅండదండలకై ప్రాకులాడుతున్నది. పడరాని పాట్లన్నీ పడుతున్నది. తగుదునమ్మా అని అధికారంలోకి రాజూస్తున్నది.

ఇది జగమెరిగిన సత్యం.

అందుకనే ఈనాడు కాంగ్రెసేతర పార్టీలపైన, శాసన సభ్యులపైన మహత్తరమైన బాధ్యత పడుతున్నది.

కాంగ్రెసుకు పోటీగానిలబడి, కాంగ్రెసుపాలనను అంతమొందిస్తామని ఆంధ్ర ప్రజలకు మాట యిచ్చి, కాంగ్రెసును ఓడించి, గెలిచిన పార్టీలకు, శాసన సభ్యులకూ యిది పరీక్షా సమయం. ప్రజల కిచ్చిన వాగ్దానాలను పాటించడమా? లేక ఆమాటల్ని దిగమింగి, ప్రజలకు ద్రోహం తలపెట్టడమా? అనేదే వారి ముందున్న సమస్య.

కాంగ్రెసుపాలన దుష్టపాలన అనీ, కాంగ్రెసు అవలంబించిన విధానాలు దుష్టవిధానాలనీ, కాంగ్రెసు ప్రభుత్వాన్ని అంతమొందించాలనీ ఆంధ్ర ప్రజల అభిమతం; అందుకే కాంగ్రెసును ఎదిరించి నిలబడ్డ పార్టీలనూ, వ్యక్తులనూ ఆంధ్రప్రజలు అధికసంఖ్యాకంగా శాసనసభకు ఎన్నుకున్నారు.

ఓం ప్రథమంగా ఆంధ్ర ప్రభుత్వాన్ని స్థాపించడానికై ప్రయత్నాలు జరుగుతున్న యీ తుది ఘడియల్లో యీ యథార్థ విషయాల్ని జ్ఞప్తికి తెచ్చుకొమ్మని కాంగ్రెసేతర శాసన సభ్యులందరికీ మేనువిజ్ఞప్తి చేస్తున్నాం.

శుభమంటూ రాష్ట్రం అవతరిస్తున్న సుముహూర్తంలో అమంగళకరమైన ఆలోచనలను దరికి రానీయవద్దు. మంచో, చెడో యీ తరుణంలో మీరు తీసుకునే నిర్ణయం ఆంధ్ర చరిత్రలో కలకాలం నిలచి ఉంటుందన్న సంగతి గుర్తుంచుకోండి.

దుష్ట పరిపాలనతో మన ఆంధ్రరాష్ట్రం ఆరంభమైందన్న అపవాదును చరిత్రలో మనకు రానివ్వవద్దు.

కాశ్మీర్ పరిష్కారానికి యుద్ధమే శరణ్యమట

పాకిస్తాన్ సమావేశ నిర్ణయం

లాహోరు, సెప్టెంబర్ 18

కాశ్మీర్ విమోచన పోరాటాన్ని తిరిగి సాగించాలంటూ పాకిస్తాన్ అధీన కాశ్మీర్‌లో రాజకీయ పక్షాల 500 మందికిపైగా హాజరయిన సమావేశంలో నేడు తీర్మానించారు. కాశ్మీర్ ముస్లిమ్ కాన్ఫరెన్స్ ఆధ్వర్యాన ఈ సమావేశం జరిగింది. గులాం అబ్బాస్ అధ్యక్షత వహించాడు.

"ఆజాద్ కాశ్మీర్" ఆర్థిక మంత్రి హమీదుల్లా ఈ తీర్మానాన్ని ప్రతిపాదించాడు.

భారతదేశ అధీన కాశ్మీర్‌ను "విముక్తి" పరచితేగాని "ఆజాద్ కాశ్మీర్" నిల్వజాలదని గులామ్ అబ్బాస్ అన్నాడు.

పాకిస్తాన్ ప్రజలు పోరాటానికి సిద్ధంగా నేవున్నా, ఈ విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వమే ముందుచర్య తీసుకోవాలని అబ్బాస్ అన్నాడు.

'ఆజాద్ కాశ్మీర్' ఆర్థికమంత్రి బర్తరఫ్

లాహోరు, సెప్టెంబరు 19

తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నాడనే కారణంచేత 'ఆజాద్ కాశ్మీర్' ప్రభుత్వ ఆర్థికమంత్రి హమీదుల్లాను బర్తరఫు చేశారు.

ముజాఫర్‌బాద్‌నుండి ఈ ప్రకటన వెలువడింది. మంత్రి వర్గంలో సమిష్టి బాధ్యతను ఉల్లంఘించి బాధ్యతారహితంగా ఇతడు వ్యవహరించుతున్నాడు.

యుద్ధ విరమణ తీర్మాన బాధ్యతలన్నిటినీ వదలుకొని కాశ్మీర్ సరుహద్దపై యుద్ధం చేయాలని నిన్న కాశ్మీర్ ముస్లిం కాన్ఫరెన్సులో హమీదుల్లా ఒక తీర్మానం ప్రవేశపెట్టాడు.

"ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వ" అధ్యక్షుడు ఒక ప్రకటన చేస్తూ యుద్ధవిరమణ సంధి సూత్రాలకు కట్టుబడి వుంటామని పాకిస్తాన్ ప్రభుత్వానికిహామీనిచ్చాడు. కుహ్యుమదాలీ సంప్రతింపుల ఫలితాల కోసం వేచియాడాలని అన్నాడు.

హమీదుల్లాపై అభియోగాలను విచారించుతామన్నాడు హమీదుల్లాను సెప్టెంబరు 17 న బర్తరఫ్ చేశారు. అధ్యక్షుడే అతని అధికారాలను స్వీకరించాడు.

కొరియాలో భారత సైనికుని దుర్మరణం

బాధ్యత అమెరికాదేనని నవచైనా వార్తాసంస్థ

లండన్, సెప్టెంబరు 18

నిన్న కొరియాలోని నిష్పైనిక ప్రాంతంలో ఒక ఫిరంగి గుండు ప్రేలి ఒక భారతీయ సైనికుడు చనిపోయాడు. ఆనుగ్రటనను గురించి నవచైనా వార్తా సంస్థ ఈ దిగువ వివరాలను కెల్లడి చేసింది.

నిష్పైనిక తటస్థ ప్రాంతంలోని దక్షిణ (ఐ. రా. సు. పక్షం వైపు) భాగంలో అదిజరిగింది. అక్కడ సేలలో కూలుకు పోయిన ఫిరంగి గుండు ప్రేలి ఆ సైనికుడు చనిపోయాడు. నిష్పైనిక ప్రాంతంగా ప్రకటించబడిన ప్రాంతంలోని తమ వైపు ప్రజేశాన్ని పూర్తిగా నిరపాయం చేసేందుకు; యుద్ధ విరమణ ఒడంబడిక అనంతరం తీసుకోవలసిన చర్యలను నేడు అమెరికావారు తీసుకోలేదు. అలాంటి చర్యలు తీసుకోవాలని యుద్ధ విరమణ ఒడంబడికలోనే ఒక షరతు ఖచ్చితంగా ఉన్నదని ఆ వార్తా సంస్థ తెలిపింది.

పశ్చిమ గోదావరిజిల్లా కొల్యూరులో 7 ఏండ్ల అనంతరం విద్యార్థి ఫెడరేషన్ పునరుద్ధరించబడింది. మచ్చు కూరి హరనాథ్ అధ్యక్షులు, పరిమి అజ్జనుడు ఉపాధ్యక్షులు, ఎ. సూర్యారావు కార్యదర్శి, కలగర సత్యనారాయణ సహాయ కార్యదర్శి మరి 11 మందితో కార్యవర్గం ఏర్పడింది ప్రస్తుత విద్యావిధానం మార్చాలని, ఉపాధ్యాయుల జీతాలు పెంచాలని కోరారు.

ప్రజాభిప్రాయాన్ని పాటించండి!

ప్రజాహితమే ప్రధానంగా పెట్టుకున్న ప్రభుత్వంతో, ప్రజా విశ్వాసాన్ని చూరగొన గలిగిన ప్రభుత్వంతో ఆంధ్రరాష్ట్రం అవతరించేట్టు దీక్ష పట్టండి!!

చెఱకు రైతుకు రక్షణ యివ్వనిదే పంచదార పరిశ్రమ అభివృద్ధికాదు

ఆంధ్రరాష్ట్ర చెఱకు రైతుల మహాసభ అధ్యక్షులు శ్రీ వై. వి. కృష్ణారావు హెచ్చరిక

ఉయ్యూరు, సెప్టెంబరు 20

నేడు కృష్ణాజిల్లా ఉయ్యూరులో సమావేశమైన 2 వ ఆంధ్రరాష్ట్ర చెఱకు ఉత్పత్తిదారుల మహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ వై. వి. కృష్ణారావుగారు "ఆంధ్రరాష్ట్రంలో పంచదార పరిశ్రమ అభివృద్ధి కావాలంటే చెఱకు ఉత్పత్తిదారులయెడ, పంచదార పరిశ్రమ ఎడ ప్రభుత్వం సముచిత వైఖరిని ప్రదర్శించాలి" అని తమ అధ్యక్షోపన్యాసంలో హెచ్చరించారు.

అధ్యక్షులు ఇలా ఉపన్యసించారు. సోదరులారా!

చిరకాలంగా మనం వాంఛిస్తున్న ప్రత్యేకరాష్ట్రం కొద్దిరోజులలో అవతరించనున్న శుభసమయంలో మనమీ మహాసభ జరుపుకొంటున్నాము. 2 కోట్ల 5 లక్షల జనాభాన్నున్న మన రాష్ట్రంలో 9 పంచదార ఫ్యాక్టరీలు మాత్రమే వున్నాయి. 51-52 సీజనులో వీటిలో 5 లక్షల టన్నుల చెరకు ఆడబడింది. ఏడాదికి సుమారు 6 లక్షల టన్నుల చెరకుఆడి 60 వేల టన్నుల పంచదార ఉత్పత్తి చేయగల శక్తివుంది.

కౌకులను కొట్టి గడ్డలరువేసే విధానం

కాని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కౌకుల్ని కొట్టి గడ్డలకు వేసే విధానాన్ని అనుసరిస్తున్నాయి.

51-52 సీజనులో చెరకు ధర మ॥కి 1-12-0 వుండగా పంచదార మిల్లు యజమానులు కోట్ల లాభాలు గడించారు. వీరికి ఇంకా ఎక్కువ లాభాలు చేకూర్చాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తిదారుల మీద దాడి చేసింది. విపరీతమైన కరువులు రేటుతో ఎంతో పెట్టుబడి పెట్టి చెరకువేసి పెంచి తీరా ఫ్యాక్టరీలకు తోలే సమయంలో కేంద్ర ప్రభుత్వం చెరకు ధర టూటికి 25 వంతులు కోత కోసింది. మ॥ కి 1-5-0 ధర నిర్ణయించింది.

ప్రభుత్వ చర్య కేవలం అనుచితమనీ, అక్రమమనీ, లక్షలాది ఉత్పత్తిదారులు కోట్ల రూపాయిలు నష్టపోతారనీ, పాయగు కోనుకొని ప్రాణం త్రాగినందువల్ల ఎవరికీ లాభం లేదని, ప్రభుత్వ చర్య ఫలితంగా పంచదార పరిశ్రమే దెబ్బతింటుందనీ ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం, చెరకు ఉత్పత్తిదారుల సంఘాలు ప్రభుత్వానికి గట్టిగా చెప్పటం జరిగింది. మిల్లు యజమానులలాభాల రేటు కొద్దిగా తగ్గిస్తే ఉత్పత్తిదారుకు మ॥కి రు॥ కి 1-12-0 ధర యివ్వ వచ్చునని, పంచదార ధరదండ తగ్గించి కోనుగోలుదారుకు లాభం చేకూర్చ వీలవుతుందనీ రుజువుచేశాం. కాని ప్రభుత్వం మాత్రం తన రైతాంగ వ్యతిరేక వైఖరిని విడనాడలేదు.

ప్రభుత్వ అవకతవక విధానం ఫలితంగా ఏమి జరిగింది? పంచదార ధర 1952 సెప్టెంబరు నాటికన్నా ఏమీ తగ్గకపోగా ఇటీవల మ॥కి 3, 4 రూపాయిలు ఇంకా హెచ్చింది.

మిల్లు యజమానుల విపరీత లాభాలు

చెరకుధర తగ్గింపు ఫలితంగా 1952-53 సీజనులో ఫ్యాక్టరీలకు తోలిన 132 లక్షల టన్నుల చెరకుపై టన్ను 1 కి రు. 12 దొడ్డున 16 కోట్ల రూపాయలు ఉత్పత్తిదారులు నష్టపోయారు. మిల్లువాళ్ళ లాభాలుమాత్రం హద్దూ, పద్దూలేకుండా, పెరిగిపోయాయి. గుత్త పెట్టుబడిదారుల కక్షిక ఈ ప్రతన్ ఎకానమిక్సు సెప్టెంబరు 4 వ సంచికలో పంచదార మిల్లులవారికి 52-53 సీజనులో లాభాలు విపరీతంగా వచ్చాయని వ్రాసింది. 1951-52 సీజనులో 1.67 లక్షలటన్నుల పంచదార ఉత్పత్తి తగ్గినా లాభాలు మాత్రం క్రొత్త 51-52 సీజను కంటె హెచ్చుగా వచ్చాయనీ, ఉత్పత్తిదారుని నష్టపర్చి ఈ విధంగా మిల్లువాళ్ళకు అమితలాభాలు చేకూర్చి పెట్టడం తగదని ప్రభుత్వానికి సలహా యిచ్చింది

అహోరశాఖా మంత్రి అర్థంలేని వాదనలు

గత ఏడాది అనుభవంద్వారా 1953-54 సీజనుకు చెరకు ధర మ॥కి రు 1-12-0 నిర్ణయించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను మనం కోరాము. ఇటీవల పార్లమెంటులో కిద్వాయి చెరకుధరల విషయమై చేసిన ప్రకటనలు గమనిస్తున్న ప్రతివారికీ ప్రభుత్వ వాదనలు సహేతుకమైనవి గావని స్పష్టమయింది.

చెరకుధర తగ్గించినందువల్ల ఉత్పత్తిదారులు నష్టపడలేదని శ్రీ కిద్వాయి సెలవిచ్చాడు. చెరకు ధర తగ్గింపువల్ల పంచదార కొనుగోలుదారుడు లాభపడలేదనీ, అయినా తాము నిర్ణయించినది కనిష్టధర మాత్రమేనని, అంతకన్నా ఉత్పత్తిదారులు అధికంగా రాబట్టుకోడానికి ఎట్టి అభ్యంతరమూలేదనీ ఆయన చెప్పారు. చెరకు ధరలు పెంచే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేనే లేదని చెరకు ధరలు పెంచితే ఆహారపంటలు పండించటం తగ్గిపోతుందనీ, అది తనకు యిష్టం లేదని కిద్వాయి అన్నారు.

పంచదార దిగుమతులు - ప్రభుత్వ విధానం

చెరకు ధర తగ్గించడంద్వారా పంచదారధరను తగ్గిస్తామని, కొనుగోలుదారులను ఉద్ధరిస్తామనీ గత సీజనులో ప్రభుత్వం వాదిస్తూవచ్చింది. ఉత్పత్తిదారులను నష్టపర్చడం మినహా పంచదార కొనుగోలుదారులకువచ్చిన మేలు ఏమీలేదని తేలిపోయింది. విదేశాలనుండి చవుకగా పంచదార దిగుమతి చేసుకొని, పంచదార ధరలు తగ్గించేందుకు చూస్తామని ప్రభుత్వంచెబుతోంది.

గత ఏడాది మనకు కావలసిన దానికంటె పంచదార ఉత్పత్తి హెచ్చినదనీ, అందువల్ల స్టాక్సు విడుదల కావడంలేదనీ, మన పంచదారను విదేశాలకు ఎగుమతి చేయాలనీ ప్రభుత్వం చెప్పింది. విదేశ మార్కెటులో తక్కువధరలకు పంచదారను అమ్మేందుకుగాను వ్యాపారస్తులకు ప్రభుత్వం 2 కోట్లు సబ్సిడీ యిచ్చింది. తీరా ఈ ఏడు జూన్ నెల వచ్చేనాటికి దేశంలో పంచదార ధరలు విపరీతంగా పెరిగేస్థితికి ప్రభుత్వం కొత్తవాదనలు ప్రారంభించింది. అంచనాల కంటె దేశంలో పంచదారకు అవసరాలు బాగా పెరిగాయనీ, అందువల్ల ధరలు పెరిగిపోతున్నాయనీ, విదేశాల నుంచి పంచదారను దిగుమతి చేసుకొని చవుకగా పంచదార అందిస్తామని అంటోంది. ప్రస్తుతం లక్ష టన్నుల దిగుమతి చేసుకోడానికి ఏర్పాట్లు జరిగాయి. విదేశాల పంచదార దిగుమతులపై హండ్రెడ్‌పర్సెంటుకు 14 14-0 వుండే సుంకాన్ని 7-0-0 లకు తగ్గించి వేసింది.

మన దేశంలో ఉత్పత్తి అయ్యేపంచదారపై విపరీతమైన ఎక్సైజు పన్నులు వేస్తూ, విదేశ దిగుమతులపై సుంకాలు తగ్గించడం, దిగుమతులను ప్రోత్సహించడం, పంచదార పరిశ్రమకు, దేశానికి ఏ మాత్రం లాభకరంగాను

'సిస్మా' సూత్రం ప్రకారం అదనంగా రావలసిన ధర

గత సీజనులో మనం చేసిన ఆందోళన ఫలితంగా ప్రభుత్వం నిర్ణయించిన కనీసధర మ॥ కి 1-5-0 పైన రైతుకు అదనంగా కొంతధరముట్ట చెప్పడానికి దక్షిణ ఇండియా షుగర్ మిల్సు సంఘం వారు, ప్రభుత్వం, 'సిస్మా' సూత్రానికి అంగీకరించటం జరిగింది. ఇది మనం సాధించిన విజయం. దీని ప్రకారం ఫ్యాక్టరీ వద్ద పంచదార ధరటన్ను 1 కి 940 రూపాయలున్నప్పుడు, ఎక్సైజు సుంకం మినహాయించగా వచ్చే వెలనుటన్ను పంచదార ఉత్పత్తి చేయడానికి పట్టిన చెరకుటన్నుల సంఖ్యచే భాగించగా వచ్చిన దానిలో సూటికి 70 వంతులు రైతుకు చెల్లించాల్సిన టన్ను చెరకుధర అవుతుంది.

ఈ సూత్రం ప్రకారం ఒక్కొక్క ఫ్యాక్టరీ ఏరియాలో టన్ను 1 కి అదనంగా రైతుకు ఇవ్వవలసిన ధరను ప్రభుత్వం నిర్ణయించి ప్రకటిస్తుంది. అక్టోబరు ఆఖరుకు తేనిన లెక్కలను బట్టి నవంబరులో ఈధరలను ప్రకటిస్తామని వ్యవసాయ శాఖా డైరక్టర్‌గారు మనకు తెలియజేశారు. ఈ ప్రకటన త్వరగానూ, సక్రమంగానూ జరిగేటట్లు, అన్ని ఫ్యాక్టరీ ఏరియాలలో ఈ అదనపు ధర రైతులకు అందేటట్లు మనం చూడవలసివుంది.

రాష్ట్ర అడ్వయిజరీ బోర్డు

ఆంధ్రరాష్ట్రావతరణ అక్టోబరు 1 న జరుగనున్నది. మన రాష్ట్రానికి వేరుగా చెరకు సలహా సంఘాన్ని ప్రభుత్వం యేర్పాటు చేయాలి. దానిలో మన సంఘానికి తగు ప్రాతినిధ్యం యివ్వాలని కోరాలి. అలాగే కేంద్ర సలహా సంఘంలో కూడ మన ప్రతినిధిని తీసుకోవాలని కోరాలి.

ఉత్పత్తిదారులకు విజ్ఞప్తి

రాష్ట్రంలోనున్న చెరకు ఉత్పత్తిదారులంతా సంఘాలలో చేరాలి. మన సంఘాన్ని బలపరచుకొన్నప్పుడు మనవాడు మనం సాధించిన విజయం కంటె ఇంకా పెద్ద విజయాలను సాధించగలుగుతాము. ఆర్థిక ఇబ్బందులవల్ల సంఘ కార్యకలాపాలు సరిగా సాగించడానికి వీలుగాకుండా వుండి. సోదరులంతా ఉదారంగా విరాళాలిచ్చి ఆర్థిక ఇబ్బందిని తీర్చుతారని ఆశిస్తాను. వచ్చే సీజనులో మ॥ 1 కి రు 1-12-0 ధర రాబట్టుకోడానికి, గత సీజనులో సిస్మా' సూత్రం ప్రకారం రావలసిన అదనపు ధరను రాబట్టుకోడానికి మనం ఆందోళన సాగించాల్సి వుందని మరో పర్యాయము మనవిచేస్తూ ఇంతటితో మీ శెలవు తీసుకుంటాను." అంటూ శ్రీకృష్ణారావుగారు అధ్యక్షోపన్యాసం ముగించారు.

పంచదార ఫ్యాక్టరీ కార్మికులకు రు. 5600 బోనసు ఎగవేత

ఉయ్యూరు, సెప్టెంబరు 21

ఎన్నో సంవత్సరములనుండి సీజన్సులో పనిచేయు కార్మికులను యజమానులు కావాలని ఆలస్యం చేసి గతసీజనులో వారాలు వెలలు కాటనిచ్చి పనిలోనికి తీసుకొన్నారు. కొంతమందిని వారి సీనియారిటీని గమనించక కక్షతో పనినుండి తొలగించారు.

యీ విషయం లేబరు కమీషనరుకు తెలియజేసి కె. సి. పి. అండ్ కె. ఐ. సి. వర్కర్సు యూనియన్ శీఘ్రమైన ఆందోళన కొనసాగించినది. లేబరు కమీషనరుగారు యింకుపై విచారణ జరిపి కొంతమంది కార్మికులను పనిలో పెట్టించారు.

పై యజమానుల ఎగ్గుగడలవల్ల కార్మికులకు బోనసు - సర్వీసులకు భంగం వాటిల్లగాదని కమీషనరుగారి దృష్టికి తెలియజేయగా ఆ విధంగా కార్మికులకు అన్యాయం జరుగనీయనని తెలియజేశారు.

కాని యజమానులు అట్టి కార్మికులకు రు 5600 లు బోనసు ఎగవేశారని తెలుస్తోంది.

కార్మికోద్ధరణకే యీ పంచదార ఫ్యాక్టరీని స్థాపించామనీ, కాగితం ఫ్యాక్టరీకూడా నిర్మించి కార్మికోద్ధరణ చేస్తానని శ్రీ వెలగపూడి రామకృష్ణ ఎమ్. ఎల్. సి మేనేజింగ్ డైరెక్టరు అనటంకద్దు. కాని కార్మికులకు మాత్రం ఇటువంటి అన్యాయాలు జరుగుతున్నాయి.

వెంకట్రామన్ బర్తరఫ్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18

కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ కార్యదర్శిగా ఉంటూ లంచాలు తీసుకొన్నాడనే ఆరోపణపై సస్పెండు చేయబడిన ఎస్. వెంకట్రామన్ ఐ. సి. యస్. ను కేంద్ర ప్రభుత్వం డిస్మిస్ చేసింది.

విశాఖపట్నంలో గవర్నర్ శ్రీ ప్రకాశ్

విశాఖపట్నం, సెప్టెంబరు 18

గవర్నర్ శ్రీ ప్రకాశ నేడు విశాఖపట్నం వచ్చిన సందర్భంలో స్థానిక బార్ ఎసోసియేషన్ వారు సన్మానం చేశారు. ఆంధ్రరాష్ట్రాన్ని ఆదర్శవంతంగా ముందుకు నడిపించవలసిందని శ్రీ శ్రీ ప్రకాశ్ తన సమాధానంలో తెలిపారు. సాయంత్రం గవర్నరు శ్రీమతి సమాజంలోకూడా పాల్గొన్నారు.

విద్యాశాఖ సిబ్బంది విభజన

త్రివేదీ సలహా సంఘం చర్చ

మద్రాసు, సెప్టెంబరు 19

శ్రీ త్రివేదీ అధికార, అనధికార సలహా సంఘ సమావేశం యివాళ మధ్యాహ్నం 2—30 గంటలనుండి రాత్రి 8 గంటలవరకు జరిగింది. తిరిగి సోమవారం ఉదయం 9-30 గంటలకు సమావేశమౌతుంది.

విద్యాశాఖ, యింజనీరింగు కాలేజీల సిబ్బంది విభజనను గూర్చి చర్చించామని సోమవారం కూడ ఈ శాఖ విభజనపై చర్చ కొనసాగగలదని పుల్లారెడ్డి గారన్నారు.

సలహాసంఘ కార్యక్రమం సెప్టెంబరు 23 వ తేదీతో అంతంకాగలదని తెలుస్తున్నది. (వి. వి)

'కార్మికుల సమ్మెను ప్రతిఘటిస్తాము'

ఇటలీ యజమానుల ప్రకటన

రోమ్, సెప్టెంబరు 17

ఇటలీలో కమ్యూనిస్టుపార్టీ, క్రిస్టియన్ డెమొక్రటిక్ పార్టీ, సోషల్ డెమొక్రటిక్ పార్టీల నాయకత్వానగల కార్మిక సంస్థలన్నీ కలసి యిచ్చిన ఆదేశాన్ననుసరించి, వచ్చే గురువారం దేశవ్యాపితంగా సమ్మె జరిగినట్లయితే, తాము దానిని తప్పకుండా ప్రతిఘటిస్తామని ఇటలీలోని పరిశ్రమాధికారులు నేడొక ప్రకటన చేశారు.

"కార్మికులు కోరుతున్నట్లు వేతనాలు పెంచడమంటే, దేశంయొక్క ఆర్థిక వ్యవస్థ అంతా అల్లకల్లోలమవుతుంది. కాబట్టి దాని, వల్ల ప్రయోజనంలేద"ని ఆ ప్రకటనలో తెలిపారు.

కార్మికసంస్థల సమిష్టిసమ్మెనిర్ణయం, దేశంలో వివిధ పరిశ్రమల్లోని 40 లక్షల మంది కార్మికులకే వర్తిస్తుందని మొదట అనుకున్నారు. కాని అంతటితో ఆగక, మరొక 20 లక్షల మంది వ్యవసాయ కార్మికులకు కూడా ఈ సమ్మె విస్తరించవచ్చునని ఇప్పుడు అనుకుంటున్నారు.

ఆంధ్ర రాష్ట్ర అవతరణోత్సవ కార్యక్రమం

మద్రాసు, సెప్టెంబరు 19

అక్టోబరు 1వ ఆంధ్రరాష్ట్ర అవతరణోత్సవ కార్యక్రమం ఆంధ్ర గవర్నర్ శ్రీ చందూలాల్ త్రివేదీ ప్రమాణ స్వీకారంతో ప్రారంభమౌతుంది.

మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పాళాల వెంకటరాజు మున్నార్‌గారి ఎదుట ఉదయం ఏడు గంటలకు గవర్నర్ ప్రమాణస్వీకారం చేస్తారు. ప్రమాణ స్వీకరణ ఆంధ్ర శాసనసభకు కేటాయించబడిన పాత జిల్లాకోర్టు భవనంలో జరుగుతుంది.

ఆంధ్రమంత్రులుఉదయంగం 8-0, 8-20 మధ్య రాజభవనంలో గవర్నర్ ఎదుట ప్రమాణ స్వీకారం చేస్తారు.

ఆతరువాత గవర్నర్ త్రివేదీ, ప్రధాని నెహ్రూ కలిసి, తగు లాంఛనాలతో టోల్ హైస్కూలు మైదానం వద్దకు కారులో వస్తారు. 8 45 గంటలకు ప్రధాని నెహ్రూ లాంఛనంగా ఆంధ్ర రాష్ట్ర ప్రారంభోత్సవం జరిపి ఉపన్యసించుతారు.

ఈ కార్యక్రమం ముగిసిన తరువాత రాజభవనంలో ప్రధాని నెహ్రూ మంత్రులకు, ప్రముఖులకు ఇంటర్వ్యూలు ఇస్తారు.

తోటి సోదరులకు సహాయం

రాజమండ్రి, సెప్టెంబరు 19

తిరువాన్కూరులో అల్యూమినియం కార్మికులు వరద బాధితులైన అల్యూమినియం కార్మికుల సహాయార్థం రు. 122-8-0 లు కార్మిక నాయకులు శ్రీ జి. యస్. బాలాజీదాస్ పేర పంపేరు. తిరుచునాపల్లి జిల్లా తిరువాన్కూరులో రాజమండ్రి నుండి వెళ్ళిన అల్యూమినియం కార్మికులు పనిచేస్తున్నారు. శ్రీ గురిపల్లి నరశింహులుగారు చొరవతీసి పై వసూళ్ళు చేసి పంపేరు. వర్తకులు కూడ వరదబాధితులకు సహాయం చేస్తామని వాగ్దానం చేశారట.

ఈ డబ్బు వరద బాధితులయిన అల్యూమినియం కార్మికులకు ఖర్చుపెట్టబడుతుందని, రాష్ట్రంలోనున్న అల్యూమినియం కార్మికులు సోదర అల్యూమినియం కార్మికులకు ఒకరోజు కూలీతీసి ప్రెసిడెంటు, అల్యూమినియంవర్కర్స్ యూనియన్‌కు పంపవలెనని శ్రీ పెద్దిరెడ్డి మల్యాలుగారు ప్రకటన చేస్తున్నారు. (వి. వి.)

అభ్యుదయ రచనలపై నిషేధం తొలగించాలి

నాడూరు, సెప్టెంబరు 16

భీమవరం తాలూకా నాడూరు యువజనసంఘ సభ్యులు శ్రీ పి వరసీహమూర్తిగారి అధ్యక్షతను సమావేశమై మాభూమి మందడుగులాంటి అభ్యుదయరచనలపై నిషేధాజ్ఞలు తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండుచేస్తూ తీర్మానించారు.

అంతర్జాతీయ విద్యార్థి సంస్థవారు భారత విద్యార్థుల పేర రాయలసీమ వరద బాధితులకై పంపిన మందులను దిగుమతి పన్నునుండి తప్పించి, గోదావరి వరద బాధితులకు ప్రభుత్వం వెంటనే అందజేయాలనికూడా కోరారు.

తాలూకా యువజనసంఘ కార్యదర్శి శ్రీ మంతెన లింగరాజుగారు, యువజన సంఘ కర్తవ్యాలు గురించి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల గురించి మాట్లాడారు.

ఆంధ్ర రాజధానిగా కర్నూలు అలంకరణ

అక్టోబరు 1 కి సిద్ధం చేయడానికై 5 వేల మంది నిర్విరామకృషి

['విశాలాంధ్ర' విలేఖరి]

కర్నూలు, సెప్టెంబరు 19

కర్నూలులో రాజధాని ఏర్పాట్లు అతిచురుకుగా జరుగుతున్నాయి. రమారమి 5 వేలమంది పనివారు రాత్రింబవళ్ళు నగరాన్ని అలంకరిస్తున్నారు. అక్టోబరు 1 న, ఆంధ్ర రాజధానిగా ఆంధ్ర ప్రభుత్వానికి ఆశ్రయం ఇవ్వడానికై కర్నూలు నగరం సన్నద్ధమవుతోంది.

కర్నూలు జనాభా 25 వేలుండి వున్నప్పుడు నీటిసరఫరా స్కీము ప్రారంభించారు. జనాభా 65 వేలకు పెరిగినా మునిసిపాలిటీ నీటి సరఫరా పెంచడానికి ప్రయత్నించలేదు. వారు రోజుకు 1 లక్ష గాలన్ల నీటిని, అంటే తలకి ఒకటిన్నర గాలన్ల నీటిని మాత్రమే సప్లయి చేస్తున్నారు. సాధారణంగా నగరాలకు వ్యక్తికి కనీసపక్షం తలకు 25 గాలన్ల నీరు కావలసివుంటుందని నిపుణుల అంచనా. దానిని పట్టి కర్నూలు ఇంకవరకు ఎటువంటి దుస్థితిలో వుందో గ్రహించవచ్చు. ఇప్పుడు రోజుకు మరో 50 వేల గాలన్ల నీటిని మాత్రం సప్లయి చేయగల రెండు 'ఫిల్టర్ బెడ్సు' నిర్మిస్తున్నారు.

హాస్పిటలు

కర్నూలు జిల్లా హెడ్ క్వార్టర్సు హాస్పిటలులో ఇంతవరకు 120 మంది రోగులకు మాత్రమే మంచాలున్నాయి ప్రస్తుతం మరో 80 మంచాలనుఏర్పాటు చేసేటందుకు వార్డులు నిర్మిస్తున్నారు.

ఈ పెరుగుదల ప్రజా సామాన్యం ఉపయోగానికి కాదనేభయం ప్రజలలో వ్యాపిస్తూంది. రాష్ట్ర ఆఫీసుల ప్రధానోద్యోగులు నగరంలో మకాంరావడం హాస్పిటలు చిన్నదికావడం ఫలితంగా కుంఘాలు ప్రజలకు అందవనే భయం వ్యాపిస్తూంది.

దీనికితోడు నగర పారిశుధ్యం సమస్య ఇప్పుడు చాల తీవ్రంగావుంది. ఇది వరకు పెరిగిన జనాభాకే ఆరోగ్యకరమైన ఏర్పాట్లులేవు 40 వొడ్లకు ఒక ఊడ్చేవారిని నియమించాలనీ, ప్రతి ఫ్లాట్లాంకు తుడిచేవారు, తుక్కు ఎత్తే వారొకరు వుండాలనీ వున్న ప్రభుత్వ నిబంధనలను ఇది వరకు మునిసిపాలిటీ లెక్క చేయలేదు. ఇప్పుడు కూడా తాత్కాలికపు పని వారితోనే పనికానిచ్చే ఏర్పాట్లు సాగుతున్నాయి. పెర్మనెంటు స్టాఫును పెంచి, ఎక్కువ శ్రద్ధ తీసికోకపోతే అసలే ఇబుకగా వుండే ఈనగరం అంటురోగాల పుట్ట అయిపోతుంది.

నగరంలో ఇదివరకు సుమారేయా వ్యతిరేకదళం 14 మందితో వుండేది. ఇప్పుడు మరో 20 మందిని తాత్కాలికంగా చేర్చుకొని ప్రతిఇంటికీ డి.డి.టి. కొట్టిస్తున్నారు. ఈ విధానం శాశ్వతంగా కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యుచ్ఛక్తి

ఇదివరకు కర్నూలుకు 220 కిలోవాట్లవిద్యుత్తుమాత్రం సరఫరాఅయ్యేది యీనాడు ఆంధ్ర రాజధానిగా చేసేటందుకై తలపెట్టి సాగిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలలోకల్లా ఎన్నో రెట్లు అభివృద్ధి పరచబడుతూన్నది, ఈ ఒక్క శాఖే. అదనంగా మరొక వెయ్యికిలోవాట్ల విద్యుచ్ఛక్తిని సరఫరాచేసేటందుకై ఏర్పాట్లు సాగిపోతున్నాయి.

కర్నూలు రైలుస్టేషనులో దిగగానే మనకు రాజభవనం, పవర్ స్టేషను కనబడతాయి. ఇంతవరకు పవర్ స్టేషను విపరీతమైనధ్వనిచేస్తూండేదికాని ఇప్పుడు ఎదుటనున్న రాజభవనంలోని గవర్నరుగారికి బాధకలిగించ కుండేటందుకై యంత్రాలను మార్చి, ధ్వని రాకుండా వుంచేటందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నగరంలో నూరు మెర్క్యురీ లైట్లను అమర్చడానికి ఏర్పాట్లు చేశారు. అనేక సబ్ స్టేషన్లు క

అబద్ధపు కేసునుంచి ప్రజాసేవకుని విడుదల

ములుగు తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శిపై కేసు కొట్టివేత

హైద్రాబాద్, సెప్టెంబరు 15

ఈ నెల 11 వ తేదీన వరంగలు జిల్లాకోర్టువారు వరంగలుజిల్లా ములుగు తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ముకుందంగారిపైగల కేసునుకొట్టివేసి, వారిని విడుదలచేశారు. పోలీసులుపెట్టిన మందాపురం హత్య కేసులో సాక్ష్యంకూడా లేక కేసు కొట్టివేశారు.

ముకుందంగారిది మానుకోట తాలూకా రామాపురం. 1947 నాటి నుంచి వీరు ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టుపార్టీలతో కలిసి పనిచేస్తున్నారు. ఆరేళ్లుగా - అంటే ప్రజా వుద్యమాలతో సంబంధం పెట్టుకొన్న నాటి నుంచీ వారు రహస్య జీవితం గడుపుతున్నారు. అసెంబ్లీలో వారంట్లు లేని వారి వివరాలు ప్రకటించబడినాక ఆయన బహిరంగంగా వచ్చేశారు. మరల ప్రజాసంఘాల నిర్మాణానికి పూనుకొన్నారు. వెంటనే వీరిని పోలీసులు పట్టుకొని ఆవారా (పనిపాటులు లేకుండా బలాదూర్‌గా తిరుగుతున్నాడని) కేసు పెట్టారు. కాని అది కొట్టివేయబడి విడుదల అయ్యారు.

మరల జూలై నెలలో వీరిని అరెస్టు మందాపురంవద్ద ఎవరో రజాకారును చంపారని కేసుపెట్టారు. కాని పోలీసులెంత బాధించినా వీరిపై అబద్ధపు సాక్ష్యం చెప్పేందుకు ఎవరూ దొరకలేదు. కేసు కొట్టివేశారు. ఆయన విడుదల అయ్యారు.

ఉసికెల నానయ్యగారికి ఏడేళ్ళ కఠిన శిక్ష

వరంగల్లుజిల్లా మాజిస్ట్రేటు ఆగస్టు 29 వ తేదీన ఇల్లెందు తాలూకా వ్యవసాయకూలీ కార్యకర్త శ్రీ ఉసికెల నానయ్యగారికి 7 సంవత్సరాలు కఠిన శిక్ష విధించారు. వీరిపై పెట్టినది పశువులను దొంగిలించారనే కేసు.

శ్రీ నానయ్యగారి వయస్సు 22 సంవత్సరాలు. 1950 నుంచీ వ్యవసాయ కూలీ వుద్యమంలో పనిచేస్తున్నారు. చిన్నతనం నుంచీ ఒక భూస్వామివద్ద పాలేరుగా వున్నారు.

1953 ఫిబ్రవరిలో వీరిని పోలీసులు అరెస్టుచేసి మాధవరంలోని ఒక రైతు పశువులను తోలుకుపోయారని ఒక దొంగ కేసు పెట్టి 7 సంవత్సరాల శిక్ష విధించారు.

ఇంతకు ముందు యీ పశువులనే తోలుకుపోయారనే కేసును శ్రీ రాయపాటి గోపయ్యగారిపై పెట్టారు. కాని అది నిలవలేదు. ఈమారు నానయ్యగారిపై పెట్టి, దొంగ సాక్ష్యాలకు బందోబస్తుచేసుకొని శిక్ష వేయించారు.

రాజకీయ ఖైదీలను విడుదల చేయాలి

నర్సాపురం తాలూకా కమ్యూనిస్టు కమిటీ డిమాండు

పాలకొల్లు, సెప్టెంబరు 18

ఆంధ్ర రాష్ట్రావతరణశుభ సమయములో రాజకీయ ఖైదీలను విడుదల చేయనందుకు ప్రభుత్వ వైఖరిపట్ల నిరసన తెల్పుతూ, వారందరిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ నర్సాపురం తాలూకా కమ్యూనిస్టు కమిటీ శెక్రటేరియట్ ఒక తీర్మానంలో కోరింది.

వరదబాధితులైన వారికి సహాయం యిచ్చే విషయంలో స్థానికాధికారులు పక్షపాతం వలన సహాయం అందని వారికి, పంటలు ఇళ్ళు పోయిన వారికి, ప్రభుత్వం వెంటనే అప్పులు మంజూరు చేయాలని, గోదావరి గట్లు మరమ్మతులు ఆలస్యం చేయరాదని కూడా కోరారు.

విశాలాంధ్ర దేశపు రాజకీయ ఖైదీలందరిని విడుదలచేయాలి

నందికొట్కూరు, సెప్టెంబరు 16

ఆంధ్రరాష్ట్రావతరణ సందర్భంలో విశాలాంధ్రదేశంలోని రాజకీయ ఖైదీలందరిని విడుదలచేయాలని కోరుతూ ఇటీవల జరిగిన నందికొట్కూరు (కర్నూలుజిల్లా) తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు ఒక తీర్మానములో అభ్యర్థించారు.

త్రిపేది మహాసంఘం కమ్యూనిస్టు పార్టీని నిషేధించినందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని గర్హించుతూ మరొక తీర్మానం చేశారు.

విడుగురుతో తాలూకా ఆర్గనైజింగ్ కమిటీ ఎన్నుకోబడింది.

వరంగలు తాలూకాలో కలరా విజృంభణ

వరంగలు, సెప్టెంబరు 12

సుమారు నెలరోజుల నుంచి వరంగలు తాలూకాలో కలరా చాల తీవ్రంగా వుంది. సుమారు 250 మంది చనిపోయారని తెలుస్తోంది.

చిన్నూరులో 30మంది, కూనూరులో 12 గురు, నారాయణగిరిలో 10 మంది, ఇల్లెందులో 40 మంది, రాయపర్తిలో 10 మంది ఇల్లాగే ప్రతి గ్రామంలో ఎందరో చనిపోతున్నారు. రాయపర్తిలో ఒకయిల్లు యిల్లు పూర్తిగా తుడుచుకుపోయింది.

గొడ్లకు చికిత్సలేదు

గ్రామాలలో పశువుల చికిత్సకు తగు సదుపాయాలు లేక చిన్నచిన్న రోగాలకు కూడా పశువులు ఎన్నో చచ్చిపోతున్నాయి. ఒక్క కూనూరు గ్రామంలోనే 20 పశువులు చచ్చిపోయాయి. మరో 25 వరకు కుడిపడిపోయాయి.

ఒక్కజిల్లా కేంద్రంలో మాత్రమే పశువుల డాక్టరున్నాడు. సాయం అడిగితే తన వద్దకు పశువును తోలుకు రమ్మంటాడు. రోగంచేత కాకపోయినా దూరం నడవడంచేతనే పశువు చచ్చిపోయే స్థితి ఏర్పడింది.

తాలూకాలో ప్రతి కేంద్రంలోనూ పశువైద్య కేంద్రం కావాలని రైతు సంఘం ఆందోళన చేస్తూంది.

అమరజీవి రాపాక సూర్యనారాయణ

మోరి గ్రామంలో వర్ధంత్యుత్సవం

తుల్కిపురం, సెప్టెంబరు 17

రాపాక సూర్యనారాయణ వర్ధంత్యుత్సవం ఆయన స్వగ్రామమైన మోరిలో నిన్న రాత్రి జయప్రదంగా జరిగింది. ఈ సందర్భంలో జరిగిన బహిరంగసభకు మోరి గ్రామ కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ కంబాల నారాయణమూర్తిగారు అధ్యక్షత వహించారు.

జిల్లా వ్యవసాయకూలీ సంఘ ఉపాధ్యక్షులు శ్రీ భూపతి నారాయణమూర్తిగారు సభలో మాట్లాడుతూ సూర్యనారాయణ జీవిత విశేషాలను వివరించారు.

భూస్వాములు కష్టపట్టి వ్యవసాయ కూలీ ఉద్యమాన్ని నాశనం చేయుటకు పోలీసు బలగాన్ని ఉపయోగించి కూలీలపై అనేకదౌర్జన్యాలు సాగించారని, అప్పుడే అమరజీవుడు సూర్యనారాయణను అరెస్టు చేసి తీవ్రంగా లారీవార్జి చేసి రాజమండ్రి జైలులో బంధించారనీ, ఆ దెబ్బలకు బ్రిటిషు ప్రభుత్వ జైల్లో మరణించాడని చెప్పారు. ఆయన నిర్మించిన వ్యవసాయ కూలీ ఉద్యమం దినదినం పెంపొందుతుందని, ఆయన ఆశయ సాధనకు మనం అందరం కృషి చేయాలని చెప్పి ముగించారు.

సభానంతరం జముకులకథ చెప్పబడింది.

కొల్లిపర దేవరకు జోహార్లు

తెనాలి, సెప్టెంబరు 17

కొల్లిపర బసవలింగం దేవర-తెనాలి పట్టణంలో అతి నిరుపేదతనంతో నిత్యమూ బాధలు పడుతూ దర్జీపని చేసి జీవితాన్ని గడిపేవాడు.

1945 లో కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. ఒకవైపు తీరని దరిద్రంతో బాధపడుతూనే యిప్పటివరకూ ప్రజాసేవలో పాల్గొంటూవచ్చాడు.

ఈ నెల 2 వ తేదీ రాత్రి ఆకస్మికంగా తన 30 వ యేట తన జీవితాన్ని చాలించాడు. ఆ ప్రజాసేవకునికి తెనాలి పట్టణ కమ్యూనిస్టు కమిటీ జోహార్లు సమర్పించుతోంది.

కలరావల్ల 5 గురి మరణం

రాజోలుతాలూకా అంతర్వేది గ్రామంలో కలరా సోకి 6 గురు అగ్నికుల క్షత్రియులు మరణించారు. ఇంకా అనేకమందికి వ్యాధి సోకింది.

ధర్మసాగరం చెరువు మరమ్మతు అత్యవసరం

వరంగల్లుకు నీరు, 3 వేల ఎకరాల సాగు సాధ్యమని రైతాంగం సూచన

వరంగలు, సెప్టెంబరు 15

వరంగలు జిల్లాలోని ధర్మసాగరం చెరువుకు నీటిసప్లయి ఏర్పాట్లను చేయకుండా ప్రభుత్వం చేస్తున్న అశ్రద్ధవలన అటు వరంగలు నగరానికి నీరు సరఫరా కావడంలేదు. ఇటు రైతులకూ చెరువు ఉపయోగం కావడంలేదు.

వరంగలు తాలూకాలోని ధర్మసాగరం చెరువు క్రింది ఇదివరలో ధర్మసాగరం, పుడిపల్లె, అనాసాగరం, దేవనూరు మొదలయిన గ్రామాలలో రమారమి 3 వేల ఎకరాలకుపైగా సాగవుతుండేది.

ఇంతలో వరంగలు, హనుమకొండ నగరాలకు కొళాయినీరు సప్లయిచేయడానికై నిజాం ప్రభుత్వం ఈ చెరువును ఉపయోగించ తలచి సాగుకు నీరు ఇవ్వడంమానింది. ఇప్పుడు 800 ఎకరాలకు మాత్రమే నీరిస్తున్నారు.

మల్కాపురం గుట్టలనుంచి వర్షపు నీరు ఈ చెరువుకు పారుతుంది. దాని కోసం ఒక కాలువ నిర్మించారు. దాని పేరు పెద్ద కాలవ. ఈ కాలవకు మూడేండ్లక్రితం గండ్లుపడ్డా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోలేదు. గండ్లనుంచి పోగా దక్కిన నీరే చెరువుకు వస్తూంది. ఫలితంగా 40 పుట్ల భూమి గర్భం వున్న ఈ చెరువు క్రిందచేడు వరంగలు, హనుమకొండలకు కూడా నీటిని సప్లయి చేయలేకపోయింది.

పెద్ద కాలువను మరమ్మతుచేసి, చెరువుగట్లు గట్టిపరుస్తే నగరానికి నీరు దండిగా సరిపడుతుందనీ, వెనుకటివలె 3 వేల ఎకరాలకు సాగుకు నీరు చాలుతుందనీ తాలూకారైతాంగం ఈ మాడు, నాలుగేళ్ళనుంచీ ఆందోళన చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

పాపకొల్లు ప్రాంతంలో చిరుతపులి స్వైరవిహారం

అధికారుల నిర్లక్ష్య వైఖరి

యిల్లెందు, సెప్టెంబరు 17

పాపకొల్లు, జేతులపాడు, చీపురుగూడెం ప్రాంతాలలో చిరుతపులి తిరుగుచూ యిప్పటికి 12 మందిని పొట్టన పెట్టుకొనినది. అచ్చటి ప్రజానీకం భయభ్రాంతులతో తిరుగుచున్నారు. ఈ సంఘటనలను స్థానిక ప్రజలు, రైతు కార్యకర్తలు కలెక్టరుకు తెలియపరచినా యింతవరకు ప్రభుత్వమువారు చిరుతపులిని చంపుటకు ప్రయత్నము చేయనందున యిచ్చటి ప్రజలు చాలా భీతి చెందుతున్నారు.

జాతీయ ప్రజాళిక సంఘ సమావేశం

హైద్రాబాద్, సెప్టెంబరు 18

జాతీయ ప్రజాళిక సంఘం అక్టోబరు 5, 6 తేదీలలో ఢిల్లీలో రెండురోజులపాటు సమావేశం కానుందని అధికారర్యా ఇక్కడ తెలుస్తోంది.

సమావేశాన్ని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ప్రారంభిస్తారు. అన్నిరాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశానికి హాజరవుతారు.

అమానీ గ్రామాల్లో శిస్తురేటు

రైత్వారీరేటుకు తగ్గించాలని సూచన

తెక్కలి, సెప్టెంబరు 17

శ్రీకాకుళంజిల్లా తెక్కలి ప్రాంత అమానీ రైతులు అధికశిస్తులకు వ్యతిరేకంగా సాగించిన ఆందోళన, సత్యాగ్రహ పోరాటాల ఫలితంగా ప్రభుత్వం శిస్తులు తగ్గిస్తూ ఒక ప్రకటన చేసింది.

ఇటీల మద్రాసు రెవెన్యూ మంత్రి శ్రీ కాకుళం జిల్లాలో పర్యటించిన సందర్భంలో తెక్కలితాలూకా రైతు సంఘ కార్యదర్శి శ్రీ యం. రామారావు, జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ టి. వెంకటేశ్వరరావుగారు మంత్రిగారిని కలుసుకొని ప్రభుత్వం తగ్గించిన శిస్తురేటు రు. 9-8-0 కూడా ఎక్కువేనని అందుచేత యింకా తగ్గించాలని కోరుతూ మెమోరాండములు సమర్పించారు.

దానిపై మంత్రిగారు సమాధానం చెప్పుతూ అమానీ గ్రామాలలో శిస్తురేటు రైత్వారీ శిస్తురేటుకు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీచేసామని తెలియజేసారు.

ఈ రైత్వారీ శిస్తురేటు పారుతున్న నరసన్నపేట తాలూకా పాలతలగాం గ్రామంలో సుమారు రు 4-0-0 మాత్రమేవుంది. కాబట్టి తెక్కలితాలూకా రైతులకు యీతగ్గింపు రేటు వర్తింపచేయాలని రైతునాయకులు సూచిస్తున్నారు. (వి. వి.)

బంజరు భూములు వేలం ఆపాలి

పర్చూరు బహిరంగ సభ డిమాండు

పర్చూరు, సెప్టెంబరు 17

గుంటూరుజిల్లా బాపట్లతాలూకా పర్చూరు గ్రామంలో యిటీవల బహిరంగసభ జరిగింది. శ్రీ తులసి వెంకటేశ్వర్లు గారు సభకు అధ్యక్షత వహించారు.

గ్రామ పంచాయితీ పాలనలో జరుగుతున్న అవకతవకలను గురించి పంచాయితీ సభ్యులు శ్రీ బి. చెంచు రామయ్యగారు మాట్లాడారు.

ఎంతోకాలం నుండి నిరుపేదలగు షేక్ కరీంసాహెబ్, జంగాదావీదు గార్లు వ్యయప్రయాసలకు లోనై సాగు చేసుకొంటున్న పోరంబోకులను పంచాయితీ కాజేయడానికి చేసే యత్నాలను నిరసిస్తూ శ్రీ లంకా వెంకటేశ్వర్లుగారు సభలో మాట్లాడారు.

పేదల నోట్లో మట్టికొట్టడానికి పర్చూరు గ్రామ పంచాయితీ బోర్డు చేసే యత్నాలను గర్హిస్తూ ఆ బంజరు భూమిని అనాదినుండి సాగు చేసుకొంటున్న పేదలకే చెందేలాగున ఉత్తరువులను జారీ చేయాలని జిల్లా పంచాయితీ ఆఫీసరును కోరుతూ సభలో తీర్మానం చేశారు. (వి. వి.)

2 వేల ఎకరాల బంజరు భూమి

సాగుకు తోడ్పడాలి

బందరు, సెప్టెంబరు 17

బందరు తాలూకా రుద్రవరం, రంగనాయకపేట, గుండుపాలెం, మరియంపేట, ఖాన్‌పేట మొదలగు గ్రామాల రైతులు యిటీవల శ్రీ కంచర్ల వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను సమావేశం జరిపారు.

పై గ్రామాలకు చెందిన సుమారు 2 వేల ఎకరాల బంజరు భూములను 30 సంవత్సరాలనుండి సాగుచేస్తున్నప్పటికీ పట్టాలివ్వకపోవడం అన్యాయమనీ ప్రభుత్వం వెంటనే ఆ భూములు సేద్యం చేస్తున్న రైతులకు పట్టాలిచ్చి సాగుకు తోడ్పడాలని కోరుతూ తీర్మానించారు.

తన కత్తికి ఎదురు లేకుండాచేసేందుకు మలాన్ కొత్త ఎత్తు

కేప్‌టౌను, సెప్టెంబరు 18

దక్షిణాఫ్రికాలోని రంగుజాతుల ఓటింగు హక్కును దెబ్బతీసేందుకు మలాన్ ప్రభుత్వం ఇటీవల తలపెట్టిన చర్యలను దక్షిణాఫ్రికా న్యాయస్థానం చట్టవిరుద్ధమని ప్రకటించింది. తరువాత, ఆ చర్య పార్లమెంటులోకూడా ఓడిపోయింది.

న్యాయస్థానాలవల్ల తనకు కలుగుతున్న ఈ ఇబ్బందిని తొలగించుకునే ఉద్దేశంతో మలాన్ ప్రభుత్వం ఇప్పుడు ఒక కొత్తబిల్లు తయారు చేసింది. దీని ప్రకారం దక్షిణాఫ్రికాలో రెండు అపెలేట్ కోర్టులుంటాయి. మామూలు కేసులకు సంబంధించినది ఒకటి, రాజ్యాంగ విషయాలకు సంబంధించినది వేరొకటి.

ఈ బిల్లును ప్రవేశపెట్టి డాకి అసెంబ్లీ 79-53 ఓట్లతో అంగీకరించింది.

మెట్టప్రాంతాలలో నేటికీ అనావృష్టి

కరువుపనులు సాగించాలని కడపజిల్లా రైతుసంఘం విజ్ఞప్తి

కడప, సెప్టెంబరు 17

కడపజిల్లా రైతుసంఘ కార్యవర్గ సభ్యులు ఈ నెల 15, 16 తేదీలలో ఇచ్చట సమావేశమై, జిల్లా ప్రజానీకాన్ని నేటికీ ఎదుర్కొంటున్న కరువు పరిస్థితిపై ఈ క్రింది తీర్మానం చేశారు.

"కడపజిల్లాలో ఈనాటికీ రాయచోటి, పులివెందుల, కమలాపురం, కడప తాలూకాల్లో మెట్టప్రాంతాలు సరిపడేటంత వర్షాలు పడలేదు. జిల్లాలోని ఏ ప్రధాన చెర్వుల్లో కూడ నెల దిగాలకు మించిన నీరులేదు. అన్ని తాలూకాలకంటే వర్షాలు మెరుగ్గా పడ్డట్లుగా ప్రభుత్వం భావించే రాజంపేట తాలూకాలో కూడ పోలి, నందలూరు చెర్వుల్లో 15 దినాలకు మించిన నీరు లేదు. రాయచోటితాలూకాలో చెర్వుల క్రింద వరిపైరు పెట్టుకోలేదు. కాని జిల్లా వ్యాపితంగా పడ్డజల్లులు, వేసిన పిరుశనగ, కొర్రపైర్లను నిలబెట్టగల్గుతాయనే చెప్పవచ్చు. అంత మాత్రం చేత రైతుకూలీ ప్రజానీకంపరిస్థితి బాగుపడిందని ప్రభుత్వం భావించి గంజి కేంద్రాలు మూసివేయడం శోచనీయం. వ్యవసాయ కూలీపేద రైతాంగానికి ఈనాటికీపనులు లేవు. 3, 4 సంవత్సరాల యమయాతన తరువాత జీవితాన్ని చక్కదిద్దుకోవాలంటే తలప్రాణం తోకకొస్తూంది. ఈ పరిస్థితిని ప్రభుత్వం గమనించి ప్రస్తుతం గంజి కేంద్రాలను మొదటి వారు పంటలూచేతికందేవరకు తప్పక నిర్వహించాలి. చేనేత కార్మికులున్న ప్రతిగ్రామంలోనుగంజి కేంద్రాలతప్పక నెలకొల్పాలి. వ్యవసాయ కూలీలకు పనులు కల్పించేందుకు కరువు పనులు సాగించాలి."

సమావేశంలో ఆమోదింపబడిన మరికొన్ని తీర్మానాలు ఇవి:

ప్రభుత్వం తయారుచేసిన ఎస్టేటు ల్యాండు ఆక్టుపరిధి లోటుపాట్లను విని యోగించుకొని ఈనాందార్లు రైతాంగాన్ని నానాయిబ్బందుల పాల్జేసి భూములను కాజేస్తున్నారు. ప్రభుత్వం ఈనాందారైతాంగానికి న్యాయం కలుగజేయాలి. చట్టాన్నికూడా వెంటనే సవరించాలి.

కడప, ప్రొద్దుటూరు తాలూకాల్లో బంజర్లు సాగుచేసుకొన్నారని రైతు కూలీ పేద ప్రజానీకంపై వేయబడ్డ అక్రమ విపరీత పెనాల్టీలను ఉపసంహరించుకొని బంజరు సాగుదార్లకు పట్టాలివ్వాలి.

సైంటిఫిక్ కంపెనీ కార్మికుల బర్తరఫ్

బందరు కార్మికసంస్థల తీవ్రనిరసన

బందరు, సెప్టెంబరు 18

బందరు పట్టణంలోని వివిధ కార్మిక సంస్థల ప్రతినిధులు నిన్న శ్రీ యం. శ్రీహరిరావుగారి అధ్యక్షతను సమావేశమై దేశంలో రోజు రోజుకూ విషమ రూపం దాలుస్తున్న నిరుద్యోగ సమస్యను గురించి చర్చించారు.

ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీలో ఎవ్వరికీ తెలియకుండా ఒక్కొక్క కార్మికుడినీ పిలిచి మోసగించి 14 రోజుల జీతం యిచ్చి 210 మంది కార్మికులను తొలగించిన మేనేజిమెంటు చర్యను తీవ్రంగా నిరసించారు.

వెంటనే ప్రభుత్వం జోక్యం కలిగించుకొని తీసివేసిన కార్మికులందరినీ పనులలో పెట్టుకోవాలనీ, ఏ ఒక్క కార్మికుని నిరుద్యోగానికి గురి చేయరాదని కోరారు ఇంకా ఇలా కోరారు.

ఏ పరిస్థితులలోనైనా నిరుద్యోగానికి గురిచేస్తే నిరుద్యోగభృతి గవ్వీసును బట్టి సంవత్సరానికి కనీసం నెల తక్కువగాకుండా యివ్వాలి.

మేనేజిమెంటు లోపాలనను సరిచెయ్యాలి. ప్రభుత్వం ఒక కమిటీని వెయ్యాలి.

ప్రభుత్వం ఇతర దేశాల దిగుమతులను అరికట్టి దేశీయపరిశ్రమలను ప్రోత్సహించి తగిన ఆర్థికసహాయంచేసి జాణ్యం కలిగిన మంచివస్తువులు తయారయ్యేటట్లు చూడాలి.

మాతృభాషలో పరిపాలన

29 వ ఆంధ్ర గ్రంథాలయ మహాసభలో ప్రముఖ విద్యావేత్తల ప్రసంగాలు

హైద్రాబాద్, సెప్టెంబరు 19

29 వ ఆంధ్ర గ్రంథాలయ మహాసభ నిన్న జవగాంలో ప్రారంభమైంది. ఈ సందర్భంలోనే తెలుగు పుస్తకాల, పత్రికల ప్రదర్శనం కూడా జరిగింది.

ఈ ప్రదర్శనాన్ని ప్రారంభిస్తూ మద్రాసు విద్యాశాఖ మంత్రి డాక్టర్ మల్లవరపు కృష్ణారావుగారు పరిపాలనలో ప్రజలకున్న సన్నిహిత సంబంధంవల్లనే ఏజాతి పురోగమనమైనా ఆధార పడుతుం దన్నారు. ఇందుకుగాను, పరిపాలనను ప్రజల మాతృభాషలో కొనసాగించాలని, న్యాయాధికారులలో, కాలేజీలలో మాతృభాషనే బోధనా భాషగా వుంచాలని చెప్పారు. ఈ విషయంలో ఆంధ్ర రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు మార్గం చూపిస్తుందనిఆశాభావం వెలిబుచ్చారు.

ఉస్మానియా యూనివర్సిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ నూరి భగవతంగారు అధ్యక్షోపన్యాసం చేస్తూ రాజకీయంగా గత 30 సంవత్సరాలలో ఇండియా త్వరితంగా పురోగమించినప్పటికీ, విద్యావిషయంగా ముందుకు పోలేదన్నారు. రాజకీయాలతో సతమతమవుతున్న నాయకులు విద్యను నిర్లక్ష్యం చేయడమే అందుకు కారణమన్నారు.

గ్రంథాలయ మహాసభకు ప్రారంభోత్సవంచేస్తూ హైద్రాబాద్ సప్లయి మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిగారు నూతనాంధ్ర రాష్ట్రం విజయవంతం కావాలని వివిధ భాషాప్రాంతాల ప్రజలు ఎదురుచూస్తున్నారని చెప్పారు.

గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు మాట్లాడుతూ, ఆంధ్రరాష్ట్రావతరణతో ప్రజల భాషాసాంస్కృతిక ఉద్యమాలకు దోహదం కలుగుతుందని ఆశాభావం ప్రకటించారు.

శ్రీ పాతూరి నాగభూషణంగారు తమ రిపోర్టులో తెలంగాణా ఆంధ్ర ప్రాంతాలలో ప్రస్తుతం 2 వేల గ్రంథాలయాలు వున్నవన్నారు.

పదవీకాంక్షా పరులకు తగినశాస్తి

ప్రజలు చేస్తారని శ్రీ కొరపాటి హెచ్చరిక

పెద్దాపురం, సెప్టెంబరు 16

పదవుల వేట తప్పితే ప్రజాక్షేమం గురించి ఆలోచించని కాంగ్రెసు, ప్రజా సోషలిస్టునాయకుల చర్యలను చైతన్యవంతులైన ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. వీరికి త్వరలోనే తగు సమాధానం చెబుతారు" అని నిన్న ఇచ్చట జరిగిన ఒకబహిరంగసభలో మాట్లాడుతూ శ్రీ కొరపాటి పట్టాభిరామయ్య ఎం. ఎల్. ఎ. అన్నారు.

సభకు శ్రీ బొమ్మన చంద్రరావు గారధ్యక్షత వహించారు.

మంత్రి పదవులకోసం పార్టీలను మార్చే వారిని విమర్శించుతూ ప్రజలు కూడు గుడ్డకొరకు అలమటిస్తూంటే, వరద ప్రమాదానికి గురైనా నానా కష్టాలు పడుతూంటే, వీరు పదవులకోసం పడరానిపాట్లు పడుతున్నారని శ్రీ కొరపాటి తమ ఉపన్యాసంలో తెలిపారు.

ధాన్యం నిల్వలు బయటకుతీసి ప్రభుత్వం ప్రజలందరికి తిండి గింజలు అందజేయాలనీ, మద్యనిషేధచట్టం రద్దు చేయాలనికూడా అన్నారు.

తరువాత పడాల రామారావుగారు ఆహారకొరత, యేలేరు రిజర్వాయరు నిర్మాణంగురించి మాట్లాడారు.

చౌకడిపోలు స్థాపించాలని ఆంధ్ర రాష్ట్రావతరణలో రాజకీయ ఖైదీలను విడుదల చేయాలని కోరుతూ తీర్మానాలు చేయబడినవి.

కంచర్లపాలెం

తెనాలితాలూకా కంచర్లపాలెంలో విద్యార్థి ఫెడరేషన్ 50 మంది సభ్యులతో ఏర్పరచబడింది. ఫెడరేషన్ ద్వారా రు 20/- గోదావరి వరద బాధితులకు వసూలుచేసి పంపారు.

కాజ

కృష్ణాజిల్లా కాజ గ్రామపంచాయితీ ఎన్నికల సందర్భంలో ఇటీవల జరిగిన బహిరంగసభలో శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు మాట్లాడుతూ కులతత్వాలకు తావులేదని ఋజువుచేసే కమ్యూనిస్టుపార్టీకే ఓట్లు వేయవలసిందని అర్థించారు.

వరద బాధితులైన మత్స్య పారిశ్రామికులు

రాష్ట్రసంఘ కార్యకర్త సూచనలు

నర్సాపురం, సెప్టెంబరు 18

రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సంఘం ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు శ్రీ బి. పి. గోపాలరాజుగారు వరద బాధితులైన మత్స్య పారిశ్రామికులకు కొన్ని సూచనలు తెలియజేశారు. ఆసూచనలివి:

గోదావరి వరదలవల్ల చాల గ్రామాల్లో మత్స్య పారిశ్రామికుల ఇండ్లు కూలిపోవుటయేగాక వారివృత్తి పరికరాలైన వలలు, నావలు, వలకట్టు పుట్లు నదీ ప్రవాహంలో కొట్టుకొని పోయాయి.

ఇందుగురించి పూర్తినష్ట వివరాలు ఆయా గ్రామ మత్స్య పారిశ్రామిక వర్కర్లు సేకరించి ప్రతి ఒక్కరిచేత ఈ నిరువు వివరములతో పిటీషన్లు పెట్టించాలి.

అసామి పూర్తి అడ్రసు, నష్టము వివరములు ఇల్లు అందలి గృహోపయోగమైన సామాన్లు వగైరా, వాటి విలువ మొత్తం. వృత్తి పరికరాలు నావలు, వలలు, వలకట్టు వగైరా వాటి వివరముల మొత్తం ఖరీదు.

ఈ వివరములతో శాలువు కాపీలు వ్రాసి, జిల్లా కలెక్టరు ఫీషరీస్ డైరక్టరు మద్రాసు, సబ్‌కలెక్టరు స్థానిక శాసనసభ్యులకు ఒక్కొక్క కాపీ పంపించవలెను. ఇప్పటికే చాలా కాలతీతమైనది. స్థానిక వర్కరు పత్రికా ప్రకటనలు చేసినంతమాత్రాన సరిపోదు. వివరములతో నష్టపోయిన ప్రతివానిచే అప్లికేషన్లు పెట్టించాలి.

నిరుద్యోగానికి వ్యతిరేకంగా స్త్రీల ఆందోళన

సెప్టెంబరు 27 న దేశవ్యాప్తంగాసభలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20

ఉద్యోగాలు లభించిన కొద్ది మంది స్త్రీలకు కూడా నిరుద్యోగ ప్రమాదం హెచ్చి నందుకు నిరసన తెలుపుతూ సెప్టెంబరు 27 వ తేదీన నిరుద్యోగ వ్యతిరేక దినం జరుపవలసిందని అంతర్జాతీయ మహిళా మహాసభ సన్నాహక కమిటీచే ఎన్నుకోబడిన సమన్వయ కమిటీ పిలుపిచ్చింది.

సమన్వయ కమిటీ ఈ విధంగా ప్రకటించింది.

వృత్తివిద్య నేర్చుకొనుటకు స్త్రీలకు అవకాశాలు రోజురోజూ సన్నగిలుతున్నాయి. లేదు అల్పక వస్తువులు, ఎంబ్రాయిడరీ, చేతి పరిశ్రమల్లో తయారైన వస్తువులను రెట్టింపులో అమ్ముడు పోవటంలేదు. ఈచేతి వృత్తులమీద ఆధారపడి కుటుంబానికి అంతో యింతో సంపాదించే స్త్రీలకు పనిలేకుండా పోయింది.

మధ్యతరగతి విద్యాధిక స్త్రీలకు పరిమితంగా లభించిన ఉద్యోగాలు కూడా తీసివేస్తున్నారు.

అందుచేత స్త్రీలు ప్రస్తుతం దేశవ్యాపితంగా జరుగుచున్న నిరుద్యోగ వ్యతిరేకపోరాటంలోపాల్గొని ఈక్రింది కోర్కెలకోసం ఆందోళన చేయాలి.

విద్యాలయాలు ఎక్కువ చేయాలి (2) వయోజన విద్యాకేంద్రాలు స్థాపించాలి. (3) మాతా శిశు సంరక్షణాలయాలు ఎక్కువ చేయాలి. (4) చేతి పరిశ్రమలను ముఖ్యంగా పల్లెటూళ్ళలో కోళ్ళపెంపకం (5) దిశర పనులు కల్పించాలి. పల్లెటూళ్ళన్నింటిలోను ప్రసూతి కేంద్రాలు తెరవాలి (6) చేతిపరిశ్రమలకు కావలసిన ముడిపదార్థాలు అందించాలి. నిరుద్యోగకుటుంబాలకు ప్రభుత్వంఉచితరేషన్లు యివ్వాలి. జీతాలు ఇవ్వడంలో స్త్రీ పురుష నిరక్షత రద్దు చేయాలి.

ఈ కోర్కెలపై అన్ని మహిళా సంఘాలు ఆందోళన జరపాలి.

సభలు - సమావేశాలు

పశ్చిమ గోదావరిజిల్లా రైతు సంఘ సభ్యుల, కార్యకర్తల సమావేశం సెప్టెంబరు 26 మధ్యాహ్నం 12 గంటలకు తాడేపల్లిగూడెం రైతు సంఘ ఆఫీసులో జరుగుతుంది.

రేడియో

సెప్టెంబరు: 22 మంగళవారం

విజయవాడ (857.1 మీటర్లలో)

ఉదయము: 6-55 స్వాగతం 7-0; (తె. వా); 7-15 మద్రాసు వలె; 8-0 (ఆం. వా); 12--30 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు; 1-40 (హిం. వా); 1-50 (తె. వా); 2-0 మద్రాస్ వలె; 2-15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు; 4-0 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు; సాయంత్రం: 5-30 ఎస్. అన్నపూర్ణ, ఎస్. సరస్వతి; 5-50 డి. సూర్యప్రభ: వయొలిన్; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణము; 6-15 సంగీత శిక్షణ; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమము; 7-30 గీతమంజరి; 7-45 వాద్య బృందము; 8-0 ఎస్. అన్నపూర్ణ, ఎస్. సరస్వతి; 8-30 డి. సూర్యప్రభ: వయొలిన్; 9-0 (ఆం. వా); 9-15 ఆంగ్లప్రసంగం.

మద్రాసు (బి) (270.8 మీటర్లలో)

ఉదయము: 6-55 స్వాగతము; 7-0 (తె. వా); 7-15 ఉదయగానము; 12-0 కార్మికుల కార్యక్రమము; 12-20 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు 1-30 (ఆం. వా); 1-40 గీతమాలిక; 1-50 (తె. వా); 2-0 సారంగి: నిలయ విద్వాంసుడు; 2-15 ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల దినచర్య; 4-0 ప్రాథమిక పాఠశాలవిద్యార్థులకు; 6-15 సాయంసంగీతము; 6-30 గ్రామస్థుల కార్యక్రమము; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 ప్రసిద్ధ అలంకారికులు: రాజశేఖర ప్రసంగము; 7-45 మద్రాసు వలె; 9-30 కీలలోర్ సుబ్రహ్మణ్యఅయ్యర్.

హైద్రాబాద్ (411.0 మీ

పార్లమెంటు వాలుగో సమావేశంలో కమ్యూనిస్టుపార్టీ కృషి

విలేఖరులగోష్ఠిలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ సుందరయ్య, గోపాలన్‌గార్ల వివరణ

["విశాలాంధ్ర" విలేఖరి]

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

పార్లమెంటు నాలుగో సమావేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన కృషినిగురించి, వివిధరమస్యలపై కమ్యూనిస్టులు తీసుకొన్న వైఖరినిగురించి ఈవేళ పత్రికా విలేఖరుల సమావేశంలో కమ్యూనిస్టు పార్లమెంటరీ పార్టీనాయకులు శ్రీ సుందరయ్య, గోపాలన్‌గార్లు వివరించారు.

కమ్యూనిస్టు నాయకులు పత్రికా ప్రతినిధులకు ఈక్రిందివిధంగా తెలియజేశారు:

ఈ సమావేశానికి ఒక ప్రత్యేక ప్రాముఖ్యతవుంది. ఈ సమావేశంలో పి. టి. ఐ. వార్తా సంస్థ ఉద్యోగుల యిక్కట్టును గురించీ, కలకత్తాలో దాల్మియా గ్రూపుకు చెందిన పత్రికల్లో దాదాపు వెయ్యికుందిని ఆకస్మాత్తుగా పనులనుండి తొలగించి నిరాధారులను చేయడాన్నిగురించి మేముపార్లమెంటు దృష్టికి తీసుకొన రాగలిగాం. అంతే కాదు; కలకత్తాలో పత్రికలకు వార్తలను సేకరించుతున్న విలేఖరులపై పోలీసులు లాఠీచార్జి చేసినఅమానుషత్వాన్ని గురించి కూడా పార్లమెంటులో రెండు గంటల పాటుచర్చకు కారకులమై అనిపాథగాథనుదేశ ప్రజలదృష్టికి తీసుకొనిరాగలిగాం. వీటన్నింటి విషయమై మా పార్టీ చేయగలిగినదంతా బహుశా చేసినదని భావించుతున్నాం.

శ్యామప్రసాద్ మృతి

డాక్టర్ శ్యాంప్రసాద్ మరణ పరిస్థితిపై పార్టీ వైఖరిని తెలియజేస్తూ సుందరయ్య గోపాలన్ గార్లు యిలా అన్నారు.

ఆయన మలోన్మాదక, అభివృద్ధి నిరోధక ఉద్యమానికి వ్యతిరేకంగా మా పార్టీ వైఖరిని ఒక వైపున స్పష్టం చేస్తూనే మరో వైపున విచారణ లేకుండా ఆయనను డిటెయిన్ చేసిన ప్రభుత్వ చర్యను తీవ్రంగా ఖండించాం అందులో ముఖ్యముగా ఆయనకు వైద్య సదుపాయం సరిగా జరుగలేదని, ఆ విషయంలో నిర్లక్ష్యం చేయబడిందన్న ఆరోపణను గురించి విచారించాలని మేము డిమాండ్ చేశాం.

కమ్యూనిస్టుపార్టీ ఆకస్మాత్తుగా తన విదేశాంగ విధానాన్ని ప్రధాన మంత్రి పాలసీకి అనుగుణ్యంగా మార్చివేసిందన్న ఆరోపణకు కమ్యూనిస్టు నాయకులు జవాబు చెపుతూ అది పూర్తిగా పొరపాటు అభిప్రాయం కలిగించడానికి కొందరలా వ్యాఖ్యానించుతున్నారంటూ యిలా అన్నారు:

విదేశాంగ విధానంపై కమ్యూనిస్టు వైఖరి

నెహ్రూ విదేశాంగ విధానం మాకు వచ్చినప్పుడు దానిని ప్రశంసించడానికి మేమెన్నడూ సంకోచించ లేదు. అయితే ప్రధాన మంత్రి బ్రిటిషు సామ్రాజ్య వాదంతో కొనసాగించుతున్న ప్రమాదకరమైన సంబంధాలను మేము తీవ్రంగా గర్హించుతూనేఉన్నాం. విదేశాంగ విధానంలో మన దేశం శాంతి స్వాతంత్ర్యాల రక్షణకు సహాయపడే ఒక నిర్దిష్ట కార్యక్రమంతో ముందుకు సాగిపోవాలనే మేము కోరుతున్నాం. అలాంటి విధానానికి ప్రపంచప్రజలందరు, ముఖ్యంగా మన, అర్ధవలసదేశాల అండదండలుండి తీరుతాయి. అయితే మన ప్రభుత్వం మలయా, ఈజిప్టు, ఇరాన్ సమస్యలపై ప్రధానంగా బ్రిటన్ అడుగు జాడలలోనే నడుస్తూందని మేము భావిస్తున్నాం. దక్షిణాఫ్రికా, కెన్యాలలో జరుగుతున్న దారుణ సంఘటనలపట్ల కేవలం అసమ్మతి ప్రకటనలతో నెహ్రూ ప్రభుత్వం తృప్తిచెందుతోంది.

నిరుద్యోగ సమస్యపై ఉభయసభల్లో చర్చ

నిరుద్యోగసమస్యపై ప్రజాసభలో గోపాలన్ ప్రతిపాదించిన తీర్మానం పైనా స్టేట్ కౌన్సిల్లో నిరుద్యోగం, ఆహారకొరతలపై సుందరయ్య ప్రతిపాదించిన తీర్మానంపైనా దేశప్రజలంతా కనపరచిన శ్రద్ధాసక్తులను గురించి కమ్యూనిస్టు నాయకులు ప్రస్తావించి యిలా అన్నారు:

ఆసమస్య ప్రాముఖ్యతకు, తీవ్రతకు తగినవిధంగా పార్లమెంటులో మాపార్టీ కొన్ని నిర్దిష్టమైన ప్రతిపాదనలను చేసింది. ఈ విషయమై పత్రికలవారు కూడా తగిన శ్రద్ధతీసుకొని మన ప్రజలను తీవ్ర ఆపదకు గురిచేస్తున్న ఈ ముఖ్య సమస్యపై అన్ని రాజకీయ పార్టీలదృష్టికి తీసుకొని రావాలని అభ్యర్థించుకున్నాం.

ఆ తరువాత కమ్యూనిస్టు నాయకులు స్టేట్స్ కౌన్సిల్లో రైల్వే సవరణ బిల్లు చర్చకొచ్చిన సందర్భంలో కార్మికుల పనిగంటలను వారానికి 54 గంటలకు వ్యతిరేకంగా 48 గంటలకుతగ్గించడానికి కమ్యూనిస్టుపార్టీ చేసిన కృషిని ఉదహరించారు. మరణ శుంకాల బిల్లుపై జరిగిన చర్చను గురించి వారు ప్రస్తావించి, బిల్లును త్వరితగతిని పూర్తి చేయాలనే ఆదుర్దాతో తమ పార్టీ చర్చల సందర్భంలో న్యాయశాస్త్రానికి సంబంధించిన విషయాల్లో అస్పష్టత లేదని తెలిపారు. విశేష పెట్టుబడిదారులు దేశంలో ఫ్యూడల్ వర్గాలు ఈ బిల్లులో పొందుపరచిన సుంకాలనుండి తప్పించుకోకుండా చేయడానికి తమ పార్టీ పోరాడిందన్నారు.

భాషారాష్ట్రాలకోసం కృషి

తరువాత సుందరయ్య గోపాలన్ గార్లు ఆంధ్రరాష్ట్ర బిల్లును గురించి ప్రస్తావించి యిలా అన్నారు:

ఆంధ్రరాష్ట్రబిల్లును ఆమోదించడం మన దేశ ఇటీవల చరిత్రలోనే ఒక మహత్తరఘటనగా మేముభావించుకున్నాం. బిల్లుపై జరిగిన చర్చ సందర్భంలో మా పార్టీ తరఫున పార్లమెంటు సభ్యులందరూ దీనిప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో మనదేశంలోని రాష్ట్రాల పునర్విభజనకు అనుసరించ వలసిన సూత్రాలను వివరించారు. ఆస్తి తగ్గుల విభజన విషయంలో అనుసరించవలసిన న్యాయమైన, సరియైన సూత్రాలను కూడా మా పార్టీ పార్లమెంటులో స్పష్టం చేసింది. సంకుచిత ప్రాంతీయ దురభిమానాలకు అతీతంగా ప్రవర్తించింది. అంతేకాదు 1954 అక్టోబరు నాటికి హైద్రాబాద్ సంస్థానాన్ని విభజించి దేశంలో సంపూర్ణమైన భాషా రాష్ట్రాలను నెలకొల్పవలసిందిగా కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

ప్రభుత్వ పక్షపాత వైఖరి

పార్లమెంటులో కొన్ని సందర్భాలలో కమ్యూనిస్టుసభ్యుల పట్ల ప్రభుత్వం ప్రదర్శించుకున్న వివక్షతా వైఖరిని గురించి నాయకులు మాట్లాడుతూయిలా అన్నారు:

కొన్ని కమిటీలను పార్లమెంటు నుండి ఎన్నుకొంటారు. మరికొన్ని బోర్డులను, కమిషన్‌లను ప్రభుత్వం పార్లమెంటు సభ్యులతో నియమించుతుంది. పార్లమెంటులో ప్రతిపక్షాల్లో కెల్లా మా పార్టీ పెద్ద గ్రూపు. దేశంలోని మెజారిటీ ప్రజలు మాపార్టీని కాంగ్రెసును సమానం చేయగలిగిన నిజమైన ప్రత్యామ్నాయ పార్టీగా పరిగణించుతారు. బహుశా ఈ కారణంచేతనే కాబోలు కాంగ్రెసు ప్రభుత్వం మా పార్టీని నిర్లక్ష్యం చేయడానికి యత్నించుచున్నది. ఈ విషయాన్ని మేమిక్కడప్రత్యేకంగా చెపుతున్న కారణ మేమిటంటే, ఈ విషయాన్ని పత్రికలవారు గమనించాలనీ, యిలాంటి సమస్యలపై మేమేలా భావించుతున్నామో వారు తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో మాత్రమే.

పార్లమెంటులో కమ్యూనిస్టు పార్టీ కృషిని గురించి సుందరయ్య గోపాలన్ గార్లు వైవిధ్యంగా వివరించిన తరువాత పత్రికా విలేఖరులు వివిధ సమస్యలపై ప్రశ్నించారు. అందులో 90 పాళ్ళు ఆంధ్ర లో మంత్రివర్గ నిర్మాణ సమస్యపైనే ప్రశ్నలున్నాయి.

[ఆంధ్రరాష్ట్ర సమస్యపై ప్రశ్నలకు జవాబులను వేరుగా ఇస్తున్నాం — సం.]

పత్రికల్లో ప్రచురితమయ్యే వార్తలకు మూలాధారం

కోర్టులలోకూడ వెల్లడించ వీలులేదన్న వాదనకు కలకత్తా ట్రిబ్యునల్ ఆమోదం

విలేఖరులపై దాడి విచారణలో సాక్ష్యం

కలకత్తా, సెప్టెంబరు 19

పత్రికలలో ప్రచురితమయ్యేవార్తలు ఎవరు పంపిందీ, ఎలా సేకరించబడిందీ బయటపెట్టడం పత్రికా రచయితల వృత్తి గౌరవానికీ, పత్రికారచన సాంప్రదాయాలకూ విరుద్ధమని నేడు కలకత్తా విలేఖరులపై పోలీసుదాడి విచారణ కోర్టులో తెలుపబడింది.

జస్టిస్ పి. బి. ముఖర్జీ సమక్షంలో నేడుకూడా ఈ విచారణ కొనసాగింది. భారత జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు శ్రీ యమ్ యస్. రాయ్ సాక్ష్యం ఇచ్చిన సందర్భంలో జస్టిస్ ముఖర్జీ ప్రజలకు జవాబుచెబుతూ, కోర్టులో కూడా వార్తల మూలాధారాన్ని వెల్లడిచేయడం జర్నలిస్టుల సాంప్రదాయాలకు విరుద్ధమవుతుందని తెలిపారు.

పోలీసుల తరఫున హాజరైన అడ్వకేట్ శ్రీరాయని విచారిస్తూ "హిందూస్థాన్ స్టాండర్డ్"లో ప్రచురితమైన ఒక సంపాదకీయం ఎవరు వ్రాసిందీ తెలుపవలసిందిగా కోరారు. శ్రీరాయ్ జవాబు చెబుతూ, పత్రికా రచయిత తన ప్రాణాలపైనా వదులుతాడు కాని, పత్రికలో పడే వార్తల మూలాన్ని తెలుపడని చెప్పారు.

పోలీసుల అడ్వకేట్ తిరిగి ఒత్తిడి చేయగా, జస్టిస్ ముఖర్జీ జోక్యంకల్పించుకుని "వార్తల మూలం వెల్లడించమని నేను మిమ్మల్ని కోరడంలేదు. కాని కోర్టులోకూడా వార్తలమూలం తెలుపకూడదని మీ జర్నలిస్టుల సాంప్రదాయమా?" అని ప్రశ్నించారు. "అవును" అని శ్రీ రాయ్ జవాబు చెప్పారు. అంతట ఆప్రసక్తి వదలివేయబడింది.

జర్నలిస్టుల న్యాయవాది శ్రీ పి. పి. ముఖర్జీ ప్రశ్నలకు శ్రీరాయ్ జవాబు చెబుతూ, తమ పత్రికలో(హిందుస్థాన్ స్టాండర్డ్) పనిచేసే విలేఖరులకు వార్తల సేకరణలో అధికారులు కలిగిస్తూ వచ్చిన ఇబ్బందులను వివరించారు. పోలీస్ స్టేషన్లు ఆస్పత్రులు సమాచారం నిరాకరించి నందువలన తమ పత్రిక తప్పులతో కూడిన వార్తలనుకూడా ప్రచురించవలసి వచ్చిందన్నారు.

పత్రికా సంపాదకునికి విలేఖరులకు గల సంబంధాన్ని వివరించమని కోరగా విలేఖరులు వార్తలు సేకరించుతారని, సంపాదకుని బాధ్యతమీద, అవసరమైతే తిరిగి విచారించిన తర్వాత ఆవార్తలు ప్రచురించ బడతాయని శ్రీరాయ్ తెలిపారు.

కోర్టు విచారణ నేడు ముగిసేటప్పటికి, శ్రీరాయ్ క్రాస్ పరీక్ష ముగియలేదు.

మతన్‌చెరి పోలీస్ కాల్పులపై అనధికార విచారణ

తిరువేంద్రం, సెప్టెంబరు 19

మతన్‌చేరి ఓడరేవు కార్మికులపై యీ నెల 15 న పోలీసులు చేసిన కాల్పులపై అనధికార విచారణ సంఘాన్ని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేస్తూ నేడు తిరువాంకూర్‌కొచ్చిన్ ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గం తీర్మానించింది.

వినోబా భావేపై పండాల దుండగం

వైద్యనాథాలయం వద్ద దౌర్జన్య సంఘటన

పాట్నా, సెప్టెంబరు 19

బిహార్‌లోని వైద్యనాథస్వామి దేవాలయం వద్ద పండాలు ఆచార్య వినోబాభావేగారిపై దాడిచేసి కొట్టినట్లు నేడిక్కడకు వర్తమానం చేరింది.

వినోబా భావే కొందరు హరిజనులను వెంటబెట్టుకొని దేవాలయ ప్రవేశం చేయబోతున్న సమయంలో ఈ దుండగం జరిగింది. కొన్ని వందలమంది పండాలు శ్రీవినోబా భావేను, ఆయన పరివారాన్ని ముట్టడించి కొట్టారు. శ్రీభావేకు కూడా గాయాలు తగిలాయి. భావే అనుచరులలో ఒకరు దెబ్బలకు స్పృహతప్పి పడిపోయారు.

తిరువాంకూర్-కొచ్చిన్‌లో తిరిగి ఎన్నికలు తప్పవు

సంస్థాన ప్రజా సోషలిస్టుపార్టీ తీర్మానం

తిరువేంద్రం, సెప్టెంబరు 19

తిరువాంకూరు – కొచ్చిన్ సంస్థానంలో తిరిగి ఎన్నికలు జరపడం మినహా, ప్రస్తుత పరిస్థితులలో మరోమార్గం లేదని రాష్ట్ర ప్రజాసోషలిస్టు పార్టీ కార్యవర్గ సభ్యులు, పార్టీ శాసన సభ్యుల సంయుక్త సమావేశం నేడు తీర్మానించింది.

అసెంబ్లీలో, పాలకవర్గపార్టీనైన కాంగ్రెసు మెజారిటీ కోల్పోయి నందున ఉత్పన్నమైన పరిస్థితిని చర్చించుటకు నిన్న, యీవేళ యీ సమావేశం జరిగింది. శ్రీ పట్టం థానుపిళ్ళై అధ్యక్షత వహించారు. రెండురోజుల చర్చానంతరం సమావేశం యీ క్రింది తీర్మానం ఆమోదించింది.

"తిరువాంకూర్ – కొచ్చిన్ సంస్థానాన్నెదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారం గావాలనింటే, నెహ్రూకు జయప్రకాశ్ నారాయణ అందజేసిన కార్యక్రమం అమలు పరచడమొక్కటే మార్గమని యీ సమావేశం అభిప్రాయపడుతోంది. తిరువాంకూర్ – కొచ్చిన్ ప్రత్యేక పరిస్థితిదృష్ట్యా, ప్రజాసోషలిస్టు పార్టీ కార్యక్రమం ప్రాతిపదికపై మరో మరో విధంగా ఏ ప్రభుత్వంతోను సహకరించడం సాధ్యంగాదు. ప్రస్తుతం శాసన సభలోని వివిధ పార్టీల బలాబలాలనుబట్టి, అలాంటి సహకారానికి అవకాశంలేదని యీ సమావేశం భావిస్తోంది. ఈ పరిస్థితులలో తిరిగి ఎన్నికలు జరపడమొక్కటే శరణ్యమని కూడా సమావేశం అభిప్రాయపడుతోంది."

ఎన్నికలంటే కాంగ్రెస్ భయపడడట!

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ పదంపిళ్ళై గోవిందమీనన్ నేడొక ప్రకటనచేస్తూ ఎన్నికలంటే కాంగ్రెసుకు భయంలేదనీ, ప్రజలముందు నిలబడడానికి తాము సంసిద్ధంగానే వున్నామనీ అన్నారు.

"అసెంబ్లీ గనుక మా మంత్రివర్గంపై అవిశ్వాసాన్ని ప్రకటిస్తే, శాసనసభను రద్దుచేయాలని రాజప్రముఖ్‌కు సలహాయిస్తాం. బ్రిటిష్ వారి హయాంలో బాధ్యతాయుత ప్రభుత్వ సంప్రదాయాలకు అనుగుణ్యంగానే యీ విధానం వుందని మేము భావిస్తున్నాము" అని కూడా శ్రీ గోవిందమీనన్ అన్నారు.

"ప్రతిపక్షం సంసిద్ధంగా వున్నట్లయితే, మంత్రివర్గాన్నేర్పరచే అవకాశం వారికి యిస్తారా?" అని విలేఖరులడిగిన ప్రశ్నకు ఆయన యిలా జవాబిచ్చారు.

"ప్రతిపక్షం ప్రభుత్వం ఏర్పరచగలుగుతుందని నే ననుకోను. అదీగాక కాంగ్రెసుపార్టీ అధికారంలో వుంటే మాత్రమే రాష్ట్రానికి మేలు చేకూరుతుందని మా దృఢాభిప్రాయం."

బహుశా డిసెంబరులో ఎన్నికలు జరగవచ్చునే అభిప్రాయాన్ని కూడా ఆయన వెల్లడించారు.

ఇరాన్ ప్రభుత్వానికి ఘూర్ఖాయ్‌తెగ హెచ్చరిక

ముసాదిక్‌ని వెంటనే విడిచిపెట్టి ఎన్నికలు జరిపించకపోతే, యుద్ధం చేస్తామని

టెహరాన్, సెప్టెంబరు 18

డాక్టరు ముసాదిక్‌ని, అతని అనుచరులను తక్షణం విడుదలచేసి, అతనికి వ్యతిరేకంగా సాగిస్తున్న ప్రచారాన్ని ఆపివేయాలనీ, అతనిపై విచారణ మానుకోవాలని ఇరాన్ తెగలలోకల్లా పెద్దదయిన ఘూర్ఖయ్ తెగ నాయకుడు, జాహేది మంత్రివర్గానికొక తుది హెచ్చరిక పంపాడు. ఇరాను సుప్రీం కోర్టు పర్యవేక్షణక్రింద దేశంలో వెంటనే కొత్తఎన్నికలు జరిపించాలని కూడా డిమాండ్ చేశాడు.

ఇది పట్టి బెదరింపు మాత్రమే కాదనీ, 70,000 తుపాకీసైన్యం ప్రస్తుతానికి సిద్ధంగా ఉన్నదని ఆయన తెలిపాడు.

కొత్తగా అధికారం హస్తగతం చేసుకున్న జనరల్ జాహేదీ, ఘూర్ఖాయ్ తెగ తనకు విధేయతకలిగి ఉందో లేదో తెలుసుకొని, రమ్మని తన ప్రతినిధిని ఆ తెగ నాయకుడయిన నాజర్ ఖాన్ వద్దకు పంపాడు. అప్పుడతను తన తుది హెచ్చరికను అందజేశాడు.

తన హెచ్చరికను పాటించకపోతే, దక్షిణ ఇరాన్ ముఖ్యపట్టణమైన షిరాజ్‌పై దండెత్తి, ఆక్రమించుకుంటానన్నాడట.

నాజర్ ఖాన్ తండ్రిని, ఇప్పటి షా తండ్రి పట్టుకొని ఉరితీయించాడు.

ఈ మాటలు విని, ప్రభుత్వ సైనికవ్యవహారాల శాఖాధ్యక్షుడు, "మాటాంకు దళాల నెదుర్కొని, వారి తుపాకి సైన్యం ఏమి చేయగలదో చూద్దాం" అని అన్నాడు.

ఈ జిస్ట్‌కు తప్పించుకుపోయిన ఇరాన్ మాజీవిదేశాంగమంత్రి ఫతేమీకి మెదట ఈ తెగ నాయకుడే రక్షణ ఇచ్చాడనుకుంటున్నారు.

ఐ. సి. యస్ ఉద్యోగి బర్తరఫ్

శ్రీ ఎస్. ఏ. వెంకట్రామన్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

కేంద్ర ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల శాఖ మాజీ కార్యదర్శి శ్రీ ఎస్. ఏ. వెంకట్రామన్ (ఐ. సి. యస్.) ప్రభుత్వ సర్వీసునుండి బర్తరఫ్ చేయబడినట్లు తెలుస్తున్నది.

శ్రీ వెంకట్రామన్‌పై లంచగొండితనం మున్నగు ఆరోపణలు మోపబడిన ఫలితంగా ఆయనను సర్వీసు నుంచి సస్పెండు చేసి, ఆయనపై ఆరోపణల విచారణకు స్పెషల్ ట్రిబ్యునల్‌ను నియమించారు. ట్రిబ్యునల్ సిఫారసుపైనే శ్రీ వెంకట్రామన్ బర్తరఫ్ చేయబడినట్లు తెలుస్తున్నది.

జిల్లాకేంద్రాలన్నింటా టెలిఫోన్ సౌకర్యం

తంతి, తపాలాశాఖ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

భారత దేశంలోని జిల్లా కేంద్రాలన్నింటిలోను, ఎక్కడెక్కడ ప్రస్తుతం సౌకర్యాలు లేవో, టెలిఫోన్, టెలిగ్రాఫ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ తంతి తపాలాశాఖ నిర్ణయించింది.

ప్రకటన

మా స్టాటీ 14—9—53 నుంచి పని చేయుటకు ప్రారంభించిందని తెలియజేయుటకు సంతసించు చున్నాము. మా ఆఫీసు విజయవాడ గాంధీనగర్‌లోని 18/191 భవనంలో వున్నది. ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ యీ క్రింది అడ్రసుకు వ్రాయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

బిజినెస్ మేనేజరు:

ఆంధ్రా హోంట్‌లూమ్ వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్,

18/191, గాంధీనగర్ - విజయవాడ - 2

ఆంధ్రరాష్ట్ర ఆందోళన సందర్భంలో మోపిన ప్రాసిక్యూషన్ల ఉపసంహరణ

ఖైదీల విడుదలకు ఉత్తర్వు

మద్రాసు, సెప్టెంబరు 19

పొట్టి శ్రీరాములుగారి నిర్యాణానంతరం ఆంధ్రరాష్ట్ర ఉద్యమ సందర్భంలో అరెస్టుచేయబడి, కేసులు నడిపించబడుతున్న 301 మందిపై ప్రాసిక్యూషన్లను తక్షణం ఉపసంహరించాలని మద్రాసు ప్రభుత్వం నేడు ఉత్తర్వు చేసింది.

ఈవరకే శిక్షలు విధించబడి జైలులో నున్నవారిని వెంటనే విడుదల చేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం సందర్భంలో సంతోషపూరిత వాతావరణాన్ని చెడగొట్టరాదనే ఉద్దేశ్యంతోనే ఈ చర్య తీసుకుంటున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది.

నేటి రాత్రి మద్రాసు ప్రభుత్వం క్రింది విధంగా ప్రకటన జారీచేసింది:

"ఆంధ్రరాష్ట్ర ఆందోళన సందర్భంలో సర్కారుజిల్లాలలో అనేక చోట్ల ప్రత్యేకించి నెల్లూరు, విజయవాడ, విశాఖపట్టణం, అనకాపల్లి, తాడేపల్లిగూడెం నగరాలలో తీవ్రమైన సంఘటనల నేకం జరిగిన విషయం ప్రజలకు తెలుసు. ఈ అల్లరులలో బాటీలు, ఆస్తి దహనాలు, హింసాకాండతో కూడిన నేరాలు జరిగినందున, తగు విచారణ జరిపినతర్వాత అనేకమందిపై చట్టరీత్యా ప్రాసిక్యూషన్లు చేయబడ్డాయి. అనేక ప్రాసిక్యూషన్లు ఇంకా విచారణలో వున్నవి. కొద్ది సందర్భాలలో కొందరిపై శిక్షలు విధించబడ్డాయి కూడా.

ఈ అల్లర్లలో జరిగిన నేరాలు చాల తీవ్రమైన వయినప్పటికీ, నూతనాంధ్ర రాష్ట్ర నిర్మాణ సందర్భంలో సంతోషవాతావరణం చెడరాదనే ఉద్దేశ్యంతో, ప్రస్తుతం విచారణలోనున్న ప్రాసిక్యూషన్లను తక్షణం ఉపసంహరించాలని ప్రభుత్వం ఉత్తర్వువేసింది.

మొత్తం 301 మందిపై ప్రాసిక్యూషన్లు ఉపసంహరించ బడుతున్నాయి. వీరిలో ఎంతెంతమంది ఏ ప్రాంతానికి చెందినవారో ఈ క్రింద ఇవ్వబడుతున్నది:

విజయవాడ – 33, నెల్లూరు – 5, విశాఖపట్టణం – 6, అనకాపల్లి – 57, తాడేపల్లిగూడెం – 192, కాకినాడ–8

ఈవరకే శిక్షలు విధించబడిన వారి విషయంలో, ఇంకనూ అనుభవించవలసి వున్న శిక్షను రద్దు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. తదనుగుణ్యంగా విజయవాడకు చెందిన శ్రీ ఎల్లయ్యపై శిక్ష రద్దుచేయబడుతుంది. ఇతర శిక్షితులు ఈ వరకే శిక్షలు పూర్తిగా అనుభవించివేశారు. లేక జరిమానాలు చెల్లించివేశారు. వీరి విషయంలో శిక్షలు రద్దుచేయడానికి అవకాశంలేదు."

ఇండో చైనాలో వియత్‌మిన్ సేన ఎదురు దెబ్బ

పారిస్, సెప్టెంబరు 19

ఇండోచైనాలో ఫ్రెంచివారు తలపెట్టిన కొత్త విస్తృతభణపై వియత్‌మిన్ ప్రజాసేన అప్పుడే ఎదురుదెబ్బ తీయనారంభించింది. హానోయ్ నగరానికి ఆగ్నేయంగా 50 మైళ్ళ దూరంలో నామ్‌దిన్‌కి సమీపంలో ఉన్న మైలాక్ దుర్గాన్ని వియత్‌మిన్ ప్రజా సైనికదళాలు గత రాత్రి ఆక్రమించుకున్నాయి.

తమ సేనలు ఈవేళ ఆ దుర్గాన్ని పునరాక్రమించుకున్నాయని ఫ్రెంచి అధికారులు తెలిపారు. దుర్గంలో మాత్రం వియత్‌మిన్ సేనలేవీ కనబడలేదట.

బీహారులో 60 లక్షల మంది వరద బాధితులు

అస్తినష్టం 35 కోట్లరూపాయలుంటుందని రాష్ట్రప్రభుత్వ సమాచారశాఖామంత్రిప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

ఇటీవల బీహార్ సదులలో సంభవించిన వరదల వలన రాష్ట్రంలో దాదాపు 35 కోట్ల రూపాయిల నష్టం వాటిల్లిందని బీహార్ సమాచార శాఖామంత్రి శ్రీ యం. పి. సిన్హా నేడిక్కడ పత్రికా విలేఖరులతో అన్నారు.

బీహార్ వరద భీభత్సాన్ని వివరించుతూ ఆయన యిలా అన్నారు:

ఇటీవల వరదల వలన మా రాష్ట్రానికి మొత్తం రు 35 కోట్లు నష్టం వాటిల్లింది. 77 వేల యిళ్ళు కూలిపోయాయి. 60 లక్షలమంది వరద ప్రమాదానికి గురైనారు. మొక్కజొన్న పంట పూర్తిగా ధ్వంసమైపోయింది. వరిపంట సగభాగం నాశనమైంది. ఇతేగాక రోడ్లకు, ఏటి గట్లకూ, వంతెనలకు, విద్యాలయాలకు, తారిక కార్యాలయాలకు అపారనష్టం సంభవించింది.

మరీ ఘోరంమైన విషయమేమంటే, యీనాడు వరదలు సంభవించిన ప్రాంతమంతా, కేవలం కెండేళ్ళనాడే తీవ్రక్షామానికి గురైనది. ఈవరదలతో ప్రజాజీవితమే విచ్ఛిన్నమైపోయింది."

వరద బాధితులకు సహాయకార్యక్రమాన్ని వివరించుతూ, 2 లక్షలమంది నిరాశ్రయులకు ఆహారపదార్థాలు ఉచితంగా సరఫరా చేస్తున్నామనీ, 100 సహాయక కేంద్రాలు నెలకొల్పామనీ, నెయ్యి చౌకడిపోలు స్థాపించామనీ ఆయన అన్నారు. జలమయంలో చిక్కుపడివున్నవారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చేందుకు 2400 లకు పోట్లు వినియోగించబడుతున్నాయనికూడా ఆయన అన్నారు. సహాయక కార్యక్రమానికి రెండు కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అనుకొంటుందని ఆయన చెప్పారు.

ప్రభుత్వం యింతవరకు 75 లక్షలు ఉచితంగాను, కోటి 55 లక్షలు ఋణరూపంలోను ఇచ్చిందని ఆయన తెలియచేశారు.

నగరంలో సినిమాలు 21—9—53

శ్రీమాయాబజార్
చండీరాణి
భానుమతి, యన్. టి. రామారావు.
4 వ వారం — మూడు ఆటలు

శ్రీ విజయవాడ
A QUEEN IS CROWNED
మూడు ఆటలు

శ్రీ సరస్వతి
అవ్వయ్యార్
(తెలుగు కామెంటరీతో)
మూడు ఆటలు

శ్రీ న్యూ మహాల్
బౌరత్
బీశారాయ్, ప్రేమనాథ్, ఉల్హాస్
3 వ వారం — రెండు ఆటలు

శ్రీదుర్గాకళామందిరం
పాతాళభైరవి
యన్. టి. రామారావు, మాలతి
8 వ వారం — రెండు ఆటలు

అమెరికా దుర్బుద్ధి

(1 వ పేజీ తరువాయి)

జేసి, తరువాత గురువారంనాడు సర్వసభ్య సమావేశం ఎదుట పెట్టాడు.

అతనలా చేయకూడదని, అలా చేసినట్లయితే కొరియా సమావేశం ప్రాతినిధ్యం సమస్య తిరిగి చర్చకు వచ్చే అవకాశం కలిగించడం అవుతుందనీ, అమెరికా సలహా ఇచ్చింది. ఆ ఉత్తర ప్రత్యుత్తరాలను కొరియా యుద్ధంలో పాల్గొన్న 16 దేశాల కమిటీకి మాత్రం అందజేసి ఊరుకోవాలని చెప్పింది. కాని కార్యదర్శి హామర్‌షీల్డు ఆ సలహాను నిరాకరించి, ఉత్తర ప్రత్యుత్తరాలను, తన నివేదికను సర్వసభ్య సమావేశం ఎదుట పెట్టాడు.

సోమవారం నాడు డల్లెస్‌కు విషిన్‌స్కీ జవాబు

న్యూయార్క్, సెప్టెంబరు 19

ప్రపంచ ఉద్రిక్తతను తొలగించడంలో అమెరికా ప్రభుత్వంతో రష్యా సహకరించాలని కోరుతూ డల్లెస్ మొన్న చేసిన ఉపన్యాసానికి తాను సోమవారం నాడు జవాబు చెప్పదలచుకున్నానని విషిన్‌స్కీ ఐ. రా. న. సర్వసభ్య సమావేశంలో ఈవేళ నోటీసు ఇచ్చాడు.

బ్రహ్మపుత్ర వరదల్లో 11 గురి మరణం

అస్సాంలో దుస్సంఘటన

డిబ్రుఘర్, సెప్టెంబరు 19

అస్సాంలోని డిబ్రుఘర్ వద్ద బ్రహ్మపుత్రానది వరదలో 11 గురు కొట్టుకుపోయి మరణించారని నేడు ప్రకటించబడింది. ఇంఫాల్ ప్రాంతంలో 20 గ్రామాలు జలమయమయ్యాయి. వరద తగ్గుముఖం పట్టినా ప్రమాదం మాత్రం తప్పలేదని అధికారులంటున్నారు. బాధితులకు ఆహార పదార్థాలందజేయడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నది.

సంపాదకులు, బాధ్యతగలవారు, ప్రచురణకర్త :— కాళ్లకూరి రాజగోపాలరావు, మద్రాసు :— స్వతంత్ర పబ్లిషర్స్ లిమిటెడ్ వారి స్వతంత్ర ఆర్ట్సు ప్రింటర్సు బకింగ్ హాంరోడు, విజయవాడ. సంపాదకవర్గం :— మోటూరు హనుమంతరావు | అప్పిరెడ్డి | కంకిపాటి సత్యనారాయణ, కార్యనిర్వాహక సంపాదకులు రాజగోపాలరావు